# తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
అనునిత్యం ప్రజల పక్షం
TELTEL12273
తెలుగు దిన పత్రిక
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్



## విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలవడుతున్న
తెలంగాణ ముచ్చట్లు దిన పత్రికలో
పనిచేయుటకు జిల్లా బ్యూరో , స్టాఫ్ రిపోర్టర్లు,
నియోజకవర్గ ఆర్.సి.లు, మండల స్థాయి రిపోర్టర్లుగా
పనిచేయుటకు ఆసక్తి, ఉత్సాహం కలిగిన
యువతి యువకులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
9493669669, 9391230209



వరంగల్ సంపుటి : 2 సంచిక : 176 మంగళవారం 30 - 07 - 2024 పేజీలు : 08 వెల : 5





## విద్యుత్ ఒప్పందాలపై సీఎం రేవంత్ రెడ్డి

# ఏమన్నారంటే

హైదరాబాద్ తెలంగాణ ముచ్చట్లు : తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ఐదవ రోజు సోమవారం ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యాయి. ప్రశోత్తారాలపై చర్చను సభాపతి రద్దు చేశారు. ఆర్థిక నిర్వహణ, ఆర్థిక ప్రణాళిక, విద్యుత్ డిమాండ్స్‌పై చర్చ జరుగుతుంది. విద్యుత్‌పై సభలో వాడి వేడిగా చర్చ జరుగుతోంది. దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యుత్ ఒప్పందాల విషయంలో సత్యహరిశ్చంద్రుడి తరువాత కేసీఆరే అన్నట్లు వాళ్లు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. ఛత్తీస్ ఘడ్, యాదాద్రి, భద్రాద్రి ఒప్పందాలపై వారే విచారణకు అడిగారని, వాళ్ల కోరిక మేరకే విచారణకు కమిషన్ నియమించామన్నారు.. కమిషన్ వద్దకు వచ్చి వివరాలు ఇవ్వాలని కోరితే కమిషన్‌పైనే ఆరోపణలు చేశారని విమర్శించారు. విచారణ కమిషన్ ముందు వాదన వినిపించకుండా కమిషన్ వద్దని కోర్టుకు వెళ్లారని, విచారణ కొనసాగించాల్సిందేనని సుప్రీంకోర్టు చెప్పిందని, అయితే కొత్త కమిషన్ చైర్మన్‌ను నియమించాలని న్యాయస్థానం చెప్పిందని సీఎం కేసీఆర్ తెలిపారు. విచారణ కమిషన్‌కు కొత్త చైర్మన్‌ను సోమవారం సాయంత్రంలోగా నియమిస్తామన్నారు. తెలంగాణకు వాళ్లే ఏదో కొత్త వెలుగులు తెచ్చినట్లు మాట్లాడుతున్నారని.. వైఎస్ హయాంలో తీసుకున్న నిర్ణయాలతోనే హైదరాబాద్ నగరానికి నిరంతర విద్యుత్ సరఫరా జరిగిందని, ఏ ప్రాంతంలో విద్యుత్ ఉత్పత్తి చేస్తే ఆ ఆస్తులు సంబంధిత ఆస్తులు ఆ రాష్ట్రానికే చెందుతాయని చట్టం ఉందని ముఖ్యమంత్రి అన్నారు. కానీ ఉత్పత్తి ప్రాతిపదికన కాకుండా, వినియోగ ప్రాతిపదికన విభజన జరగాలని ఆనాడు జైపాల్ రెడ్డి కేంద్రాన్ని ఒప్పించారన్నారు. రాజ్యాంగంలో లేని ప్రత్యేక మినహాయింపు తెలంగాణకు ఇప్పించారని, 53.46 శాతం తెలంగాణకు, 46.54 శాతం ఏపీకి విద్యుత్ పంపిణీ చేసేలా జైపాల్ రెడ్డి తీవ్రంగా కృషి చేశారని, తెలంగాణ రాష్ట్రాన్ని చీకట్లు కమ్మకుండా చేశారని కొనియాడారు.

## బీజేపీ ప్రభుత్వం మధ్యతరగతి ప్రజలను వెన్నుపోటు పొడిచింది

### రాహుల్ గాంధీ ధ్వజం




తెలంగాణ ముచ్చట్లు : లోక్‌సభ బడ్జెట్ సమావేశాల సందర్భంగా.. ప్రధాని మోదీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వంపై ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ తారాస్థాయిలో విరుచుకుపడ్డారు. 2024 బడ్జెట్ మధ్య తరగతి ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. "బీజేపీ ప్రభుత్వం మధ్యతరగతికి ద్రోహం చేసింది. ఇండెక్సేషన్ ప్రయోజనాలను తొలగించి, మధ్యతరగతి ప్రజలను వెన్నుపోటు పొడిచింది" అని వ్యాఖ్యానిం చారు. బీజేపీ ప్రభుత్వం ఆధునిక చక్రవ్యూహాన్ని నిర్మించిందని.. అందులో రైతులు, విద్యార్థులు, మధ్యతరగతి వారు, సమాజంలోని ఇతర వర్గాలు చిక్కుకొని ఉన్నారన్నారు. దీర్ఘకాలిక లాభాలపై పన్ను విధించడంతో.. మధ్య తరగతి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ట్యాక్స్ టెర్రరిజం

రాహుల్ గాంధీ ఇంకా మాట్లాడుతూ.. దేశంలోని అన్ని వర్గాలను బీజేపీ భయపెడుతోందని ఆరోపించారు. కేంద్రమంత్రులతో పాటు నేతలు సైతం

మిగతా 2లో...

## సీడ్ ప్లాంగ్‌కు నిధులు ఇవ్వండి

### - మంత్రి తుమ్మలకు ఎమ్మెల్యే సంజయ్ వినతి



హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు : తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్ గ్రామంలో రూ.7 కోట్ల నిధులతో మంజూరైన సీడు ప్రాసెసింగ్ ఎలాంట్ పనులు 70 శాతం పూర్తయ్యాయని ఈ సందర్భంగా ఎమ్మెల్యే.. మంత్రికి తెలిపారు. అందుకు సీడ్ ప్రాసెసింగ్ ప్లాంట్‌కి కార్పొరేషన్ గ్రాంటు రూ.3.50 కోట్లు, ఎస్‌డీఎఫ్ గ్రాంట్ నుంచి కేటాయించినట్లు తెలిపారు. ఎన్నికల కోడ్ కారణంగా కార్పొరేషన్ గ్రాంట్ నుంచి రూ.1.24 కోట్లు ఎస్‌డీఎఫ్ గ్రాంట్ నుంచి రూ.3.50 కోట్లు నిధులను వెంటనే విడుదల చేయాలని,తద్వారా షెడ్లు,యంత్రాల ఏర్పాటు పనులు త్వరితగతిన పూర్తి అవుతాయని మంత్రికి వివరిం చారు. తద్వారా ఎంతోమంది రైతులు, ప్రజలకు ఉ ప యోగకరం గా ఉంటుందని మంత్రికివినతి పత్రం అందజేశారు.



## ఉచిత విద్యుత్‌పై బీఆర్ఎస్‌వన్నీ గొప్పలే..!

హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు : : తెలంగాణ అసెంబ్లీలో విద్యుత్ రంగంపై చర్చ కొనసాగుతోంది. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ... విద్యుత్ రంగంపై బీఆర్ఎస్

2లో




## విద్యుత్‌పై వాడీవేడీ చర్చ

- జగదీశ్ రెడ్డి హత్య కేసులో నిందితుడు
- మంత్రి కోమటిరెడ్డి వ్యాఖ్యలతో మండిపాటు

హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు : శాసనసభలో విద్యుత్ పద్దులపై చర్చ సందర్భంగా మాజీ విద్యుత్ శాఖ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి, సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మధ్య మాటల యుద్ధం జరిగింది. జగదీశ్ రెడ్డి హత్య కేసుల్లో నిందితుడు అని రేవంత్ రెడ్డి, వెంకట్ రెడ్డి ఆరోపించారు. ఈ సందర్భంగా జగదీశ్ రెడ్డి సీఎం, మంత్రి వ్యాఖ్యలను ఖండించారు. తాను హత్య కేసుల్లో నిందితుడినని నిరూపిస్తే ఇదే సభలో ముక్కు నేలకు రాసి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి, రాజకీయాల నుంచి తప్పుకుంటానని జగదీశ్ రెడ్డి స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి ఎందుకు జైలు జీవితం గుర్తు చేసుకుంటున్నాడో.. మళ్లీ అక్కడికే వెళ్లాలని అనుకుంటున్నాడు. నాకు కూడా చంచల్‌గూడ జైలు జీవితం గుర్తుంది. తెలంగాణ ఉద్యమం కోసం జైలుకు పోయాం. ఆయనకు చర్లపల్లినే గుర్తు ఉంటది మళ్లీ యాది

2లో



## అన్నా నిన్ను మ్యూజియంలో పెట్టాలి

### జగన్‌పై షర్మిల విసుర్లు

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మరోసారి తీవ్ర విమర్శలు గుప్పించారు. 'సిగ్గు సిగ్గు... జగన్! ప్రతిపక్ష హెూదా ఇస్తేనే అసెంబ్లీలో అడుగుపెడతానని అనడం మీ అజ్ఞానానికి నిదర్శనం' అంటూ షర్మిల విమర్శించారు. అసెంబ్లీకి రాకపోవడాన్ని మించిన పిరికితనం, చేతకానితనం, అహంకారం ఎక్కడా కనపడదని ఎద్దేవా చేశారు. 'మోసం చేయడం మీకు కొత్తేమీ కాదు జగన్. కానీ మిమ్మల్ని ఎన్నుకుని, అసెంబ్లీకి పంపిన ప్రజలను ఇలా వెర్రిగా, వింతగా మోసం చేయడం, ఓట్లు వేసిన ప్రజలను అవమానించడం మీకే చెల్లింది' అని షర్మిల ఆక్షేపించారు. సోమవారం నాడు ట్విట్టర్ వేదికగా షర్మిల స్పందించారు.

మిగతా 2లో...

## ఢిల్లీలో అక్రమ కట్టడాలపై బుల్‌డోజర్లు

### - ముగ్గురు విద్యార్థుల దుర్మరణంతో చర్యలు

న్యూఢిల్లీ, తెలంగాణ ముచ్చట్లు :కాలువలకు అడ్డంగా ఉన్న అక్రమ

2లో

## తెలంగాణలో రెండో విడత రైతు రుణమాఫీ ఎప్పుడంటే..



హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు : తెలంగాణ రైతులు ఎంతగానో ఎదురు చూసిన రైతు రుణమాఫీ కార్యక్రమాన్ని ఎట్టకేలకు కాంగ్రెస్ ప్రభుత్వం చేసి చూపించింది. మొదటి విడతగా లక్ష మేరకు రుణాలు మాఫీ చేయాలని సర్కార్ నిర్ణయం తీసుకుని.. దాన్ని అమలు చేసింది కూడా. అలాగే జూలై నెలాఖరు వరకు లక్షన్నర.. ఆగస్టు 15 నాటి మొత్తం రెండు లక్షల రుణాబకాయిలను రైతుల తరపున ప్రభుత్వం బ్యాంకులకు చెల్లించేలా ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి ప్రకటన చేశారు. ఇచ్చిన మాట ప్రకారం ఈనెల 18న సాయం త్రం ముఖ్యమంత్రి రుణమాఫీని విడుదలచేశారు. లక్ష వరకు రుణాలు మాఫీ చేసినట్లు ప్రకటించారు. దీంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వస్తోంది. అందులో ముఖ్యమైనది రైతురుణమాఫీ. అధికారంలోకి వచ్చిన వెంటనే తెలంగాణ రైతాంగానికి రెండులక్షణ రుణమాఫీ చేస్తామని ఎన్నికల సమయంలో రేవంత్ హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ హాయంలో చేయలేనిది తాము చేసి చూపిస్తామని చెప్పడమే కాదు.. చేసి

మిగతా 2లో

# సంపాదకీయం

## నిరుద్యోగ సమస్యకి చిట్కాల పరిష్కారమా?

తాజా బడ్జెట్టులో, నిరుద్యోగుల కోసం, లక్షా 7 వేల కోట్ల రూపాయలు కేటాయించినట్టు కేంద్ర ప్రభుత్వం గొప్పగా ప్రకటించింది! ఎందుకూ? రకరకాల పరిశ్రమలలో, ప్రైవేటు రంగంలో, దాదాపు 50 లక్షల కొత్త ఉద్యోగాలు దొరికేలా! 'ఉద్యోగాల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చింద'ని పత్రికలు కూడా ప్రకటించాయి! కానీ, ఆ రకపు కేటాయింపులు, 'నిరుద్యోగం' అనే రాకాసి వ్యాధిని ఏ మాత్రం తగ్గించవని బైట వున్న లెక్కలు చెపుతున్నాయి. ఇప్పటికే, పని చేసే సామర్థ్యం వుండీ, పని దొరకనీ, 28 కోట్ల మంది నిరుద్యోగులు వున్నారని ఆ లెక్కలే చెబుతున్నాయి. అంతేకాదు. ఇంకా, ప్రతీ సంవత్సరం, 2 కోట్ల 40 లక్షల మంది, అప్పటికి పెరిగిన యువతీ యువకులు, ఉద్యోగాల కోసం కొత్తగా తయారవుతున్నారు. ఇటువంటి స్తితిలో, ప్రభుత్వం, అది ఏ పార్టీ ప్రభుత్వం అయినా, ప్రకటించే బడ్జెట్టు కేటాయింపులు ఏ మాత్రమూ సరిపోయేవి కావు. ఈ నిరుద్యోగ సమస్య గురించి, ప్రభుత్వమూ పారిశ్రామికవేత్తలూ, ఆర్థికవేత్తలూ, చేస్తున్న రకరకాల సూచనల్ని చూద్దాం. ముందుగా ఒక ఉదాహరణ! దేశంలోని అన్ని ప్రాంతాలనీ కలిపే రహదారుల్ని నిర్మిస్తే, కొన్ని లక్షలమందికి పని దొరుకుతుందనేది ఒక సూచన! కానీ, జరుగుతున్నది ఏమిటి? ఒకప్పుడు, ఒక్క రహదారి నిర్మాణానికి కొన్ని 'వందల మంది' అవసరం అయితే, ఇప్పుడు కొన్ని 'పదుల మందే చాలున'ని ఇప్పటి లెక్క! ఎందుకంటే, భారీ యంత్రాలనే ఎక్కువగా ఉపయోగిస్తున్నారు కాబట్టి! నేలని బాగా లోతుగా తవ్వే యంత్రాలూ (జె.సి.బి.లు)బీ రోడ్డు వెయ్యడానికి కావలసిన సిమెంటునీ, ఇసకనీ కలిపి తయారుచేసే కాంక్రీట్ మిక్చర్లూబీ రోడ్డుని చదును చేసే రోడ్డు రోలర్లూబీ నిర్మాణ సామగ్రిని తీసుకొచ్చే పెద్ద పెద్ద ట్రక్కులూ వంటివెన్నో భారీ యంత్రాలను ఉప యోగించడం వల్ల, కార్మికుల్ని తక్కువగా ఉపయోగిస్తున్నారు. ఒక పెద్ద వెడల్పు రహదారిలో, ఒక కిలోమీటరు రోడ్డు వెయ్యడానికి 20 మందిని మాత్రమే, 40 రోజుల్లో మాత్రమే పనిలో పెడతారని ఇప్పటి లెక్క! కాబట్టి, భారీ యంత్రాలను ఉపయోగించి, కార్మికులకు పనులే లేకుండా చేసే 'ప్రధానమంత్రీ గ్రామ్ సడక్ యోజన' అని ఎన్ని గొప్ప పేర్ల పథకాలు పెట్టినా, వాటిలో ఏ పథకమూ నిరుద్యోగం సమస్యని పెంచుతుందేగానీ తగ్గించదు. ఇప్పుడు బడ్జెట్టులో ఒక కొత్త పథకం పెట్టారు. కొత్తగా ఉద్యోగాలు ఇచ్చే పరిశ్రమల వారికి, డబ్బు రూపంలో కొంత ప్రోత్సాహకాలు అందించే పథకం. కొత్తగా ఉద్యోగాల్లో చేరినవారికి, ఒక నెల జీతాన్ని ప్రభుత్వమే మూడు వాయిదాల్లో ఇవ్వడం. ఎప్పటికప్పుడు సాంకేతికత (టెక్నాలజీ) మెరుగవుతూ వుంటుంది కాబట్టి, దానికి తగిన నైపుణ్యాన్ని నేర్చుకునే సమయంలో, ఆ నిరుద్యోగులకి కొంత డబ్బు ('స్టైపెండ్') ఇవ్వడం. నైపుణ్యాలు నేర్చుకున్న తర్వాత కూడా వారందరికీ ఉద్యోగాలు గ్యారంటీగా దొరుకుతాయో లేదో స్పష్టత లేదు. ఇక, ప్రతి ఏటా కొత్తగా ఉద్యోగాలు కావలిసిన '2 కోట్ల 40 లక్షల' మంది యువజనుల మాటేమిటి? ఎన్ని పథకాలు పెట్టినా, ఇప్పుడు వున్న పెట్టుబడిదారీ ఉత్పత్తి వ్యవస్తలో నిరుద్యోగం అనేది సమాజానికి పుట్టుకతో ప్రారంభమైన రాచపుండు! దీనికి చిట్కా వైద్యాలెలా పని చేస్తాయి? 'లాభమే' లక్ష్యంగా గల ఈ ఆర్థిక విధానంలో, ఆ లాభాల్ని సంపాదించడానికి, పరిశ్రమల వాళ్ళు అనుసరించే ఒక ప్రధానమైన పద్ధతి, 'ఉత్పాదకత' కోసం సాంకేతికతల్ని పెంచుకుంటూ పోవడం! సాంకేతికత అంటే, భారీ యంత్రాలనూ, ఆటోమేటిక్ యంత్రాలనూ నడుపుతూ తక్కువ మంది కార్మికులు, తక్కువ ఖర్చుతో, పెద్ద మొత్తంలో, 'సరుకుల్ని' ఉత్పత్తి చేసేలా చూడడం! ఈ మధ్య, 'కృత్రిమ మేధ'తో ('ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్') అంటే కంప్యూటరు సైన్స్‌ని ఉపయోగించి, మనుషులకున్న తెలివితో పోలుస్తూ, యంత్రాల్ని ఉపయోగించడం! ఈ మార్గంలో, కోట్ల కోట్ల సంఖ్యలో ఉద్యోగాలు ఏర్పరిచే మార్గాలో చనే లేకుండా ఆ సంఖ్యని తగ్గించడానికి ప్రయత్నాలు ఎక్కువయ్యాయి! ఇదంతా ఎందుకు చెప్పుకుంటున్నామంటే, అసలు యంత్రాలే వద్దని కాదు. మానవుల మేధాశ్రమల వల్లా, శారీరక శ్రమల వల్లా తయారైన యంత్రాలు, మార్క్స్ 'కాపిటల్'లో చెప్పినట్టు, మానవుల "పని భారాన్ని తగ్గిస్తాయి. కానీ, పెట్టుబడి వాటిని ఉపయోగించినప్పుడు, అవి శ్రమ తీవ్రతను పెంచుతాయి." పెట్టుబడిదారుల సంపదని పెంచి, కార్మికుల్ని 'పరమ దరిద్రులుగా' ('పాపర్స్'గా) చేస్తాయి. పెట్టుబడి అన్నప్పుడు అది చిన్నస్తాయిదైనా, మధ్యస్తాయిదైనా, భారీ స్తాయిదైనా, సాధారణంగా పెట్టుబడిదారులు ఏదో స్తాయిలో యంత్రాలను ఉపయోగించడం, తక్కువమంది కార్మికులతో ఎక్కువ పనిచేయిస్తూ పరిశ్రమలు నడపడానికే! దాని ఫలితమే, నిరుద్యోగం రెట్లు మరింతగా పెరగడం. అది ఎలా జరుగుతుందో చూద్దాం: ఒక తివాచీల ఫ్యాక్టరీ, సంవత్సరానికి 6 కోట్ల పెట్టుబడితో పనిచేస్తోంది అనుకుందాం. యంత్రాలూ, ముడిపదార్థాలూ వగైరాల కోసం 3 కోట్లు. జీతాల కోసం 3 కోట్లు. ఈ జీతాలతో సంవత్సరానికి 100 మంది కార్మికులు పనిచేస్తున్నారు. ఒక మనిషికి సంవత్సర జీతం: 3 లక్షలు. ఇలా ఉండగా, కార్మికుల అవసరాన్ని సగానికి తగ్గించే కొత్త యంత్రం వచ్చినప్పుడు? జీతాలలోనించే 1 కోటీ, 50 లక్షల్ని తగ్గించి, దాన్ని తీసి, కొత్త యంత్రం కోసం అదనంగా పెట్టారు. కొత్త యంత్రం వల్ల 50 మంది కార్మికులు, అవసరం లేకుండా, అదనం ఐపోయారు. మిగిలిన 50 మంది కార్మికులతోనే గతంలో జరిగిన పని అంతా జరుగుతుంది.

# ఉచిత విద్యుత్‌పై బీఆర్ఎస్‌వన్నీ గొప్పలే..!

ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని మండిపడ్డారు. ఉచిత విద్యుత్ ఇచ్చామని గొప్పలు చెప్పారన్నారు. అసలు రైతులకు ఉచితంగా విద్యుత్ ఇచ్చింది కాంగ్రెస్ అని తెలిపారు. "మాజీ సీఎం కేసీఆర్ ఎందుకు సభకు రావడం లేదు? సభకు రాని వ్యక్తికి ప్రతిపక్ష నేత హోదా ఎందుకు? కేసీఆర్ సభకు వచ్చి మాట్లాడాలి" అని డిమాండ్ చేశారు. జనాభా ప్రాతిపదికన కాకుండా అవసరాల మేరకు విద్యుత్ కేటాయించారని విమర్శించారు. విద్యుత్ సంస్థలు నష్టాల్లోకి ఎందుకు వెళ్లాయని ఎమ్మెల్యే అడిగారు. విద్యుత్ అవకతవకలపై కమిషన్ దర్యాప్తు చేస్తోందన్నారు.

గత ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని అప్పుల్లోకి నెట్టిసిందని.. అప్పుల నుంచి విద్యుత్ రంగాన్ని బయటకు తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డిపై జగదీశ్వర్‌రెడ్డి వ్యాఖ్యలు సరికాదన్నారు. యాదాద్రి పవర్‌ప్లాంట్ లాభదాయకం కాదని 2018లోనే చెప్పానని అన్నారు. పవర్‌ప్లాంట్ పూర్తికి అదనంగా రూ.11 వేల కోట్లు ఖర్చు పెట్టాలన్నారు. డబ్బులు పోయినా పవర్‌ప్లాంట్ పూర్తికాలేదన్నారు. రామగుండంలో పవర్‌ప్లాంట్ ఏర్పాటు విభజన చట్టంలో ఉందన్నారు. రామగుండం కాదని యాదాద్రిలో ఎందుకు కట్టారని ప్రశ్నించారు. అధికారంలో ఉన్నప్పుడు కేసీఆర్ రాజులా ప్రవర్తించారని... నన్ను ప్రశ్నించేది ఎవరు అనే అహంతో కేసీఆర్ ప్రవర్తించారని విమర్శించారు. రాజకీయ ప్రయోజనాలు ఉంటేనే కేసీఆర్ నిర్ణయాలు తీసుకుంటారన్నారు. యాదాద్రి ప్రాజెక్టులో పాత మోటార్లను ఉపయోగించారని తెలిపారు. థర్మల్ ప్రాజెక్ట్ నిర్మాణం కూడా నామినేటెడ్ విధానంలో ఇచ్చారన్నారు. ప్రాజెక్ట్ అంచనాలను ఇష్టానుసారంగా పెంచారన్నారు. బీహెచ్ఈఎల్‌కు రూ.20 వేల కోట్ల పనులు నామినేటెడ్ పద్ధతిన ఇచ్చారన్నారు. బొగ్గు అందుబాటులో ఉన్నచోట పవర్ ప్రాజెక్ట్ పెట్టాల్సి ఉందన్నారు. బొగ్గు గనులకు 280 కిలో మీటర్ల దూరంలో దామరచర్ల దగ్గర థర్మల్ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టారన్నారు. ఛత్తీస్‌గఢ్ నుంచి చౌకగా విద్యుత్ తెచ్చుకోవచ్చని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వెల్లడించారు.

## బీజేపీ ప్రభుత్వం మధ్యతరగతి ప్రజలను వెన్నుపోటు పొడిచింది

భయపెడుతున్నారని.. దేశవ్యాప్తంగా భయాందోళన పరిస్థితులు నెలకొన్నాయని ధ్వజమెత్తారు. ట్యాక్స్ టెర్రరిజంతో వ్యవస్థ ఆగమవుతోందని అన్నారు. పలు రకాల ట్యాక్సుల పేర్లతో ప్రజలను దోచుకుంటోందని ఆరోపించారు. పద్మవ్యూహం కమలం ఆకారంలో ఉంటుందని.. బీజేపీ గుర్తుని ఉద్దేశిస్తూ రాహుల్ వ్యాఖ్యానించారు. పద్మవ్యూహం లాంటి కమలం పార్టీ దేశంలో అధికారంలో ఉందని, అందుకే రైతులు భయపడుతున్నారని అన్నారు. మహాభారతంలో పద్మవ్యూహాన్ని ఆరుగురు నియంత్రిస్తే.. ఇప్పుడు మోదీ, అమిత్ షా, మోహన్ భగవత్, అజిత్ దోవల్, అంబానీ, అదాని లాంటి వారు కంట్రోల్ చేస్తున్నారని నిప్పులు చెరిగారు.

ఉద్యోగం ఇవ్వలేని పరిస్థితి

కేంద్రంలోని ప్రభుత్వం అదానీ, అంబానీల కోసమే ఉందంటూ రాహుల్ గాంధీ మండిపడ్డారు. ఒక్క నిరుద్యోగికి కూడా ఉద్యోగం ఇవ్వలేని పరిస్థితి ఉందని చెప్పారు. ఒకవైపు పేపర్ లీక్, మరోవైపు నిరుద్యోగ చక్రబంధంలో దేశం ఉందని.. ఇంటర్న్‌షిప్ వల్ల యువతకు ఒరిగేదేమీ లేదని పేర్కొన్నారు. కాళ్లు విరగ్గొట్టి.. మీద బ్లాంకెట్ వేసినట్లు ఉందంటూ తూర్పారపట్టారు.

అగ్నివీర్‌ల పెన్షన్‌కు బడ్జెట్‌లో ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని, మధ్యతరగతిని పూర్తిగా విస్మరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం మద్దతు ధర ఇవ్వాలని రైతులు చాలాకాలం నుంచి అడుగుతున్నారని.. కానీ బడ్జెట్‌లో దాని ప్రస్తావనే లేదని నిప్పులు చెరిగారు.

బీజేపీ ఎంపీల అభ్యంతరం

ఇదిలావుండగా.. రాహుల్ ప్రసంగిస్తున్న సమయంలో బీజేపీ ఎంపీలు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆయన ప్రసంగాన్ని అడ్డుకోవడానికి ప్రయత్నించారు. అప్పుడు స్పీకర్ ఓంబిర్లా కలగజేసుకొని అభ్యంతరం తెలిపారు. ఒకరు ప్రసంగిస్తున్నప్పుడు ఇలా అడ్డుతగలడం సబబు కాదని.. సభా మర్యాదలను పాటించాలని కోరారు.

# ఢిల్లీలో అక్రమ కట్టడాలపై బుల్‌డోజర్లు

కట్టడాలపై దిల్లీ ప్రభుత్వం బుల్డోజర్ చర్యలు చేపట్టింది. దేశ రాజధానిలోని రావూస్ ఐఏఎస్ స్టడీ సెంటర్‌లో వరద నీరు పోటెత్తడంతో ముగ్గురు విద్యార్థులు మృతి చెందిన విషయం తెలిసిందే. దీంతో డ్రైనేజీలను, కాలువలను ఆక్రమిస్తూ, వాటికి అడ్డంగా నిర్మించిన కట్టడాలను, పాత్‌వేలను బుల్డోజర్‌తో కూల్చివేస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ అక్రమ నిర్మాణాల వల్ల వరద నీరు డ్రైనేజీలోకి వెళ్లకుండా రహదారులపై నిలుస్తుందని తెలిపారు. భారీగా వర్షాలు కురుస్తున్న సమయంలో ప్రమాదాలను నివారించడానికి ఈ చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ బుల్డోజర్ చర్యలకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారుతుండడంతో నెటిజన్లు మున్సిపల్ అధికారులను విమర్శిస్తున్నారు. ఈ పనులేవో ముందే చేస్తే విద్యార్థుల ప్రాణాలు పోయేవి కావు కదా.. ఏమైనా జరిగితేనే మీ కళ్లు తెరుచుకుంటాయా?' అంటూ ఓ నెటిజన్ ప్రశ్నించారు. మరో నెటిజన్ స్పందిస్తూ.. డ్రైనేజీ సమస్యలపై ఇంత ఆలస్యంగా చర్యలు తీసుకుంటారా?.. ఇవన్నీ ఏదో పేరు కోసం చేస్తున్న చర్యలు.. కొద్ది రోజులు పోతే మళ్లీ సమస్యలు పునరావృతం అవుతాయి' అంటూ విమర్శించారు. శనివారం సాయంత్రం రావూస్ స్టడీ సర్కిల్‌లోని బేస్‌మెంట్‌లోకి అకస్మాత్తుగా వరద నీరు ప్రవహించడంతో ముగ్గురు విద్యార్థులు తాన్యా సోని, శ్రేయా యాదవ్, నవిన్ డెల్విన్ ప్రాణాలు కోల్పోయారు. దీంతో మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం వల్లే ఇలా జరిగిందని విద్యార్థులు పెద్దఎత్తున ఆందోళన చేపట్టారు. కోచింగ్ సెంటర్ ప్రాంతంలో డ్రైనేజీ వ్యవస్థ దారుణంగా ఉందని 12 రోజుల క్రితమే కౌన్సిలర్‌కు తెలియజేశామని, ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు.

# తెలంగాణలో రెండో విడత రైతు రుణమాఫీ ఎప్పుడంటే..

చూపించారు సీఎం రేవంత్. ఇప్పటికే లక్ష రుణాలు మాఫీ చేసిన కాంగ్రెస్... రెండో విడత రుణమాఫీకి రంగం సిద్ధం చేసింది. రేపే (మంగళవారం) రెండో విడత రైతు రుణమాఫీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. లక్షన్నరలోపు ఆరు లక్షల మంది రైతులకు రుణాలను మాఫీ చేయనున్నారు. ఇందుకోసం ప్రభుత్వానికి ఏడు వేల కోట్లు అవసరం. గతంలో లక్ష రూపాయల వరకు రుణమాఫీ చేసిన ప్రభుత్వం12 లక్షల మందికి ఆరు వేల కోట్లు పంపిణీ చేసిన విషయం తెలిసిందే.

# విద్యుత్‌పై వాడీవేడీ చర్చ

చేసుకంటున్నాడు. సీఎం రేవంత్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తనపై ఆరోపణల చేసిన ప్రతి అక్షరం రికార్డుల నుంచి తొలగించాలి అని జగదీశ్ రెడ్డి డిమాండ్ చేశారు. నేను చాలెంజ్ వేస్తున్నా.. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడిన దాంట్లో ఒక్కటి నిరూపించినా.. అందులో ఒక్కటి రికార్డు చూయించినా నేను ఈ సభలో ముక్కు నేలకు రాసి రాజీనామా చేసి పోతా.. రాజకీయాల్లో నుంచి వెళ్లిపోతా..! తప్పని నిరూపించకపోతే కోమటిరెడ్డి, రేవంత్ రెడ్డి ముక్కు నేలకు రాయాలి.. పదవులకు రాజీనామా చేయాలి. తాను తన చాలెంజ్‌కు సిద్ధంగా ఉన్నానని జగదీశ్ రెడ్డి స్పష్టం చేశారు. నేను ఎక్కడా తప్పు మాట్లాడలేదు. ఉపేక్షించం అని శాసనసభ వ్యవహారాల మంత్రి భయపెట్టిస్తున్నారు. ఒకటి కాదు మూడు హత్య కేసులు పెట్టారు తనపై అని జగదీశ్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మూడింటింలో కోర్టు నిర్దోషిగా తేల్చింది. తెలంగాణ ఉద్యమం కేసులు తప్ప.. వేరే కేసులు

## సింగరేణిపై తీర్మానం చేయండి

తీర్మానం చేయలేదని ప్రశ్నించారు. ప్రైవేటీకరణ దేశానికి చాలా నష్టమని చెప్పారు. 900 కోట్ల టన్నుల బొగ్గు నిల్వలు వున్నాయని, కేవలం 175కోట్ల టన్నుల బొగ్గును వెలికి తీశారని చెప్పారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఒకే వేదికపై కూర్చొని వేలం లేదంటూనే ఆ ప్రయత్నం చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ద్వంద్వ వైఖరిని అవలంబిస్తోందని చెప్పారు. ప్రజలంతా ముందుకు వచ్చి సింగరేణిని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వీరయ్య, చుక్క రాములు, భూపాల్, జిల్లా కార్యదర్శి సంకే రవి పాల్గొన్నారు.

## అన్నా నిన్ను మ్యూజియంలో పెట్టాలి

**వైఎస్సార్‌కి అవమానం జరిగేది కాదు..**

"జగన్ మోహన్ రెడ్డి అసెంబ్లీకి వచ్చి ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబును నిలదీయండి అంటే మీకు నేను చంద్రబాబుకు కొమ్ము కాసినట్లు ఉందా..? మీ మూర్ఖత్వానికి మిమ్మల్ని మ్యూజియంలో పెట్టాలి. అద్దంలో చూసుకోమని చెప్పింది అందుకే.. మీకు చంద్రబాబు పిచ్చి పట్టుకుంది. అద్దంలో మీకు ఇప్పుడు కూడా చంద్రబాబే కనపడబడుతున్నారు. సోషల్ మీడియాలో నన్ను కించపరిచేంత ద్వేషం మీకు ఉంది.. మాకు ద్వేషం లేదు. కానీ తప్పును తప్పు అని చెప్పే ధైర్యం ఉంది. ఒక ప్రతిపక్షం మరో ప్రతిపక్షాన్ని ప్రశ్నించకూడదని ఎక్కడైనా ఉందా..? తప్పు చేస్తే ఏ పార్టీనైనా ప్రశ్నించే అధికారం మాకు ఉంది. అది అధికార పార్టీనా.. లేక ప్రతిపక్షమా..? అన్నది ముఖ్యం కాదు. జగన్ మోహన్ రెడ్డి గారు అసెంబ్లీకి వెళ్లకపోవడం తప్పు! కాబట్టే తప్పు అన్నాం! చట్ట సభను గౌరవించకపోవడం తప్పు! కాబట్టే రాజీనామా చేయమన్నాం! వైఎస్సార్ విగ్రహాలు కూల్చేస్తే నేనే స్వయంగా అక్కడికి వచ్చి ధర్నా చేస్తానని అధికార పార్టీ నాయకులు, కార్యకర్తలను హెచ్చరించా. అసలు మీరు అధికారంలోకి వచ్చాక ఎన్టీఆర్ విగ్రహాలు కూల్చకుండా ఉంటే ఇప్పుడు ఈ పరిస్థితి వచ్చేది కాదు. మీరు అధికారంలో ఉన్నప్పుడు ఎన్టీఆర్ యూనివర్సిటీ పేరు మార్చకపోయి ఉంటే ఈ రోజు వైఎస్సార్‌కి ఇంత అవమానం జరిగి ఉండేది కాదు" అని షర్మిల ధ్వజమెత్తారు.

## ఢిల్లీ కోచింగ్ సెంటర్ ప్రమాదం

**న్యూఢిల్లీ, తెలంగాణ ముచ్చట్లు :** సెంట్రల్ దిల్లీలోని ఓల్డ్ రాజేంద్రనగర్‌లోని ఐఏఎస్ స్టడీ సెంటర్‌లోకి వరదనీరు పోటెత్తి ముగ్గురు విద్యార్థులు మృతిచెందిన ఘటన దేశవ్యాప్తంగా సంచలనంగా మారింది. అయితే ప్రమాదానికి ముందు తీసిన ఓ వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారుతోంది. వీడియోలో వరద నీరు బేస్‌మెంట్‌లోకి ప్రవేశించడంతో లోపల ఉన్న విద్యార్థులు నీటిలో నుంచి మెట్ల మీదుగా బయటకు వస్తున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి. లోపల ఉన్న విద్యార్థులు త్వరగా బయటకు రావాలంటూ ఓ వ్యక్తి చెప్తూ ఇంకెవరయినా లోపల ఉన్నారా అని ఆరా తీస్తున్నట్లుగా వీడియోలో వినిపిస్తుంది. అయితే మృతి చెందిన విద్యార్థులు బయటకు వచ్చేలోపే వరద చుట్టిముట్టి ఉంటుందని పోలీసులు భావిస్తున్నారు. ఇలా చట్ట విరుద్ధంగా కోచింగ్ సెంటర్లు నడుపుతూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న స్టడీ సెంటర్ల యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థులు, తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. ఈనేపథ్యంలో దిల్లీలో అక్రమంగా నడిపిస్తున్న కోచింగ్ సెంటర్లపై మున్సిపల్ అధికారులు దృష్టి సారించారు. అక్రమంగా నడిపిస్తున్న 13 కోచింగ్ సెంటర్లకు దిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు సీల్ వేశారు. నిబంధనలకు విరుద్ధంగా కోచింగ్ సెంటర్లు నిర్వహించడం వల్లే చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. శనివారం సాయంత్రం రావూస్ స్టడీ సర్కిల్‌లోని బేస్‌మెంట్‌లోకి అకస్మాత్తుగా వరద నీరు ప్రవహించడంతో ముగ్గురు విద్యార్థులు తాన్యా సోని, శ్రేయా యాదవ్, నవిన్ డెల్విన్ ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనపై విద్యార్థులు పెద్దఎత్తున ఆందోళన చేపట్టడంతో కోచింగ్ సెంటర్ యజమాని అభిషేక్ గుప్తా, కోఆర్డినేటర్ దేశ్‌పాల్ సింగ్‌లను అరెస్టు చేసి 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధించారు. ప్రమాదం జరిగిన మూడంతస్తుల భవనం సెల్లార్‌ను స్టోర్ రూమ్, పార్కింగుకు కేటాయిస్తామని ప్రణాళికలో చూపించి గ్రంథాలయంగా ఉపయోగిస్తున్నట్లు తేలిందని పోలీసులు పేర్కొన్నారు. ప్రమాద సమయంలో 18 మందికి పైగా విద్యార్థులు అందులో ఉన్నట్లు తెలిపారు. సెల్లార్‌లో మురుగునీరు బయటకు వెళ్లే వ్యవస్థ కూడా లేదన్నారు.


తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273



# ప్రపంచ ఆదివాసి దినోత్సవం ఘనంగా నిర్వహించాలి

## ఆదివాసి ఐక్యవేదిక సంఘాల పిలుపు

తెలంగాణ ముచ్చట్లు ( నూగురు )వెంకటాపురం: ములుగు జిల్లా ప్రపంచ ఆదివాసి దినోత్సవం ఘనంగా నిర్వహించాలని ఆదివాసి సంఘాల ఐక్యవేదిక పిలుపునిచ్చారు ఈ మేరకు ఆర్ ఎం బి విశ్రాంతి భవనం ఆవరణలో ఆదివాసి ఐక్య సంఘాలు మరియు ఉపాధ్యాయ సంఘాలు పాల్గొనడం జరిగింది ఈ సమావేశానికి గొండ్వానా సంక్షేమ పరిషత్ పూనేం సాయి అధ్యక్షత వహించారుజరిగిన సమావేశంలో ఆదివాసి సంఘల నాయకులు మాట్లాడుతూ.ప్రపంచ ఆదివాసి దినోత్సవం ఆగస్టు 9న రాష్ట్ర ప్రభుత్వం అధికారకంగా సెలవు దినంగా ప్రకటించి ఆదివాసి అస్తిత్వాన్ని కాపాడేవిధంగా విధంగా చొరవ చూపాలని అన్నారు.అలాగే ప్రపంచ ఆదివాసి దినోత్సవం ఆదివాసి గూడాలంతా కదిలి ఆదివాసులంతా ఏకమై ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు.అనంతరం ఉపాధ్యాయ సంఘాల నాయకులు మాట్లాడుతూ మన ఏజెన్సీ ప్రాంతంలోని చట్టాలు జీవోలు నిర్వీర్యం అయ్యే పరిస్థితులు ఏర్పడ్డాయని ఈ మేరకు ఆగస్టు 9 ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించి మన ఆదివాసి ఐక్యతను చాటి చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆదివాసి ఐక్యసంఘం నాయకులు ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



# పెద్దమందడికి సాగునీటి కోసం బుద్ధారం చెరువు సందర్శించిన మాజీ ఎంపీపీ రఘు ప్రసాద్

వనపర్తి జిల్లా ప్రతిని తెలంగాణ ముచ్చట్లు: వనపర్తి జిల్లా పెద్దమందడి మండలానికి బుద్ధారం చెరువు నుండి సాగునీరు అందించెందుకు సోమవారం పెద్దమందడి మాజీ ఎంపీపీ రఘు ప్రసాద్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు బుద్ధారం చెరువును సందర్శించారు. బుద్ధారం చెరువు నీటి నిలువ తెలుసుకొని బుద్ధారం బ్రాంచ్ కెనాల్ ద్వారా పెద్దమందడి మండలానికి సంబంధించి రైతులకు సాగునీరు అందించేందుకు కసరత్తు చేస్తున్నామని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రఘు ప్రసాద్, వనపర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, మాజీ జెడ్పిటిసి వెంకటస్వామి, వెల్టూర్ గ్రామం మాజీ సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, మాజీ హై స్కూల్ చైర్మన్ టైలర్ రవి, టి ఎం ఆర్ నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి, రాఘవేందర్, గట్టు రాజశేఖర్, నీలం రవి తదితరులు పాల్గొన్నారు.

# వన మహోత్సవ కార్యక్రమంలో అందరూ ఉత్సాహంగా పాలుపంచుకోవాలి

## - పుట్టిన రోజు సందర్భంగా సింగరేణి భవన్ లో మొక్కను నాటిన సీఎండీ ఎన్.బలరామ్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, తెలంగాణ ముచ్చట్లు : పర్యావరణ పరిరక్షణలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో అందరూ ఉత్సాహంగా పాలుపంచుకోవాలని సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ పిలుపునిచ్చారు. సోమవారం తన పుట్టిన రోజును పురస్కరించుకొని సింగరేణి భవన్ లో ఆయన మొక్కను నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉద్యోగులు కూడా తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి సంరక్షించడాన్ని యజ్ఞంగా స్వీకరించాలని కోరారు.

# విష జ్వరాల నుండి కాపాడండి

## బిజెపి మండల ప్రధాన కార్యదర్శి సాధన పల్లి విజయ్ కుమార్





తెలంగాణ ముచ్చట్లు (నూగురు)వెంకటాపురం: ములుగు జిల్లా మండలంలోని వెంగళరావుపేట తురసవానిగూడెం,టేకుల బోరు గ్రామాలలో ఉప్పెడు వీరాపురం గ్రామపంచాయతీ పరిధిలో ఏడు గ్రామాల ప్రజలు ఇంటికి ఇద్దరు చొప్పున విష జ్వరాల బారిన పడుతున్నారని బిజెపి పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సాధన పల్లి విజయ్ కుమార్ పేర్కొన్నారు గ్రామాల్లో సరైన దోమల నివారణ చర్యలు లేకపోవడం కారణంఅయితే జరాలువచ్చాక వెంకటాపురం మండల పరిధిలో ఉన్నటువంటి వెంగళరావు పేట టేకుల బోరు తురసవానిగూడెం ప్రజలు ప్రభుత్వ దావకానకు వెళ్లినప్పటికీ అక్కడ ఎటువంటి వసతులు రక్త పరీక్షలు సమయానికి ఎటువంటి మందులు లేకపోవడం గమనార్హం అని ఆగ్రహ వ్యక్తం చేశారు ప్రభుత్వ దావకాన లో సమయానికి ఎటువంటి వసతులు లేకపోవడం ప్రజలు గమనించి భయభ్రాంతులకు గురవుతున్నారు లక్షలు ఖర్చుపెట్టి ప్రైవేటు హాస్పిటల్ లో ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారని అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వ దావకాన లో అన్ని వసతులు కల్పించి సంబంధిత అధికారులు 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండాలని డిమాండ్ చేశారు.

# ఇన్ఫినిక్స్ కు ఎస్బిఐటీ విద్యార్థుల ఎంపిక



ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :విద్యార్థులు ఒక నిర్దిష్ట లక్ష్యాన్ని కలిగి ఉండాలని ఏస్బిఐటీ కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. ప్రముఖ సాఫ్ట్ వేర్ కంపెనీ అయిన ఇన్ఫినిక్స్ కు తమ కళాశాల నాలుగో సంవత్సరం విద్యార్థినులు మనీషా యాదవ్, రమ్య శ్రీ ఎంపికవడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. ఉద్యోగం కేవలం భద్రతను మాత్రమే కాకుండా బాధ్యతని కలిగిస్తుందని వారు ఈ సందర్భం గా తెలిపారు. హైదరాబాద్ లో నిర్వహించిన ఈ నియామక పరీక్షలలో వివిధ కళాశాల విద్యార్థులు హాజరయ్యారని, నాలుగు దశలలో నిర్వహించిన పరీక్షలలో తమ విద్యార్థులు ప్రతిభను కనబరిచారని కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ డాఎం జి.ధాత్రి తెలిపారు. ఇన్ఫినెక్స్ సంస్థ లో జూనియర్ సాఫ్ట్వేర్ డెవలపర్ ఉద్యోగానికి గాను వీరికి వార్షిక ఆదాయంగా 4.5లక్షలు అందుతుందని వారు తెలిపారు.బహుళ జాతి సంస్థలలో తమ విద్యార్థులు ఎంపిక అవడం వల్ల తమపై మరింత భాధ్యత పెరిగిందని వారు తెలిపారు. అటానమస్ మరియు న్యాక్ ఏం పొందడం వల్ల తమ కళాశాలకు మరిన్ని దిగ్గజ కంపెనీలు ప్రాంగణ నియామకాలు చెప్పటే అవకాశం ఉందని కళాశాల ప్రిన్సిపాల్ డాఎజి. రాజ్ కుమార్ తెలిపారు. ఆప్టిట్యూడ్ మరియు రీజనింగ్ తో పాటుగా కోడింగ్ పై ప్రత్యేక శ్రద్ధను కలిగి ఉండడం వల్లనే తమ విద్యార్థులు రాష్ట్ర స్థాయి పరీక్షలలో ఎంపిక అయినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను వారు అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాఎం కె. అమిత్ బింధాజ్, అకడమిక్ డైరెక్టర్స్, గంధం శ్రీనివాసరావు, డా? ఎ.వి.వి. శివ ప్రసాద్, జి. ప్రవీణ్ కుమార్, డా? జె. రవీంద్రబాబు, డా? యన్. శ్రీనివాసరావు, టి.పి.ఒ.యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన అదనపు కలెక్టర్





ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :సోమవారం అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ రఘునాధపాలెం, కామేపల్లి, సింగరేణి మండలాల్లో పర్యటించి కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యాలయ ఆవరణ, లోపల పరిశీలించిన అదనపు కలెక్టర్, విద్యార్థినులకు కల్పిస్తున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యాలయంలో తరగతుల నిర్వహణ, పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్ అందించారా వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినులకు అందిస్తున్న భోజన, కాస్మెటిక్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. అందిస్తున్న ఆహారం రుచిగా, శుభ్రంగా ఉంటుందా, కోడి గుడ్డు, పండ్లు వంటి పౌష్టికాహారం అందిస్తున్నారా వివరాలను అదనపు కలెక్టర్ పరిశీలించారు. కూరగాయల, ఇతర వంట సామాగ్రి నిల్వలపై అధికారులకు సూచనలు చేశారు. విద్యాలయాలలోని టాయిలెట్స్, హాస్టల్ ప్రాంగణం, వంట చేసే ప్రాంతాలను పరిశీలించారు. స్టోర్స్ లోని సరుకులను పరిశీలించారు. తాజా సరుకులను అందించాలని, హాస్టల్ లోపల, పరిసరాల పరిశుభ్రతను పాటించాలని అదనపు కలెక్టర్ అన్నారు. అనంతరం సింగరేణి, ముదిగొండ, రఘునాధపాలెం, నేలకొండపల్లి తహసీల్దార్ల కార్యాలయాలను తనిఖీ చేసి ధరణి దరఖాస్తుల పెండింగ్, పరిష్కార సమస్యలపై ఆరా తీశారు. పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన తెలిపారు. రోజువారి లక్ష్యం పెట్టుకొని, దరఖాస్తుల పరిష్కారం త్వరితగతిన అయ్యేలా కార్యాచరణ చేయాలన్నారు.



# నిరుపయోగంగా ఉన్న104 వాహనాలను అందుబాటులోకి తేవాలి

## వనపర్తి స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి దయానంద్ ముదిరాజ్

వనపర్తి జిల్లా ప్రతిని తెలంగాణ ముచ్చట్లు: పెద్దమందడి ప్రాథమీక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం వనపర్తి స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి దయానంద్ ముదిరాజ్ సందర్శించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రాంగణం లో చాలా రోజుల నుంచి నిరుపయోగం గా 104 వాహనాలు గుర్తించారు. వాహనాలు ఇక్కడ ఎందుకు ఉంచారు అంటే మేము రాకముందు నుంచే ఇక్కడ ఉన్నాయి అంటున్న సిబ్బంది 104 వాహనాలు ఇక్కడ ఎందుకు ఉంచారో డి ఎం హెచ్ ఓ సమాధానం చెప్పవలసిన అవసరం ఉంది జిల్లా ఆసుపత్రి లో అంబులెన్సు లేక వేల రూపాయలు వేచించి పేద ప్రజలు ప్రవేట్ వాహనాలు వాడుతున్న పరిస్థితి ఎమ్మెల్యే మేఘా రెడ్డి, జిల్లా కలెక్టర్ గారు సమగ్ర విచారణ చేసి వాహనాలు వాడుకలకు తీసుకొస్తే పేద ప్రజలకు ఉపయోగకరం ఉంటుందని తెలిపారు.

# శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

## -ఇంచార్జ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, డిఆర్డీవో సన్యాసయ్య





ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ఇంచార్జ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, డిఆర్డీవో సన్యాసయ్య తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో భారత ప్రభుత్వ సెంట్రల్ సెక్రటేరియట్ సర్వీసెస్ అసిస్టెంట్ సెక్షన్ అధికారులకు ఫౌండేషన్ శిక్షణ కార్యక్రమంపై అదనపు కలెక్టర్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామ పంచాయతీ, మండల పరిషత్, పోలీస్ స్టేషన్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉపాధి హామీ పనులు, మహిళా స్వయం సహాయక సంఘాల, రైతు సహకార సంఘాల, దారిద్ర్య రేఖకు దిగువ నున్న కుటుంబాల కార్యకలాపాలపై క్షేత్ర స్థాయిలో స్టడీ కోసం షెడ్యూల్ రూపొందించినట్లు ఆయన అన్నారు. అసిస్టెంట్ సెక్షన్ అధికారులు5 గురు చొప్పున 5 బృందాలుగా చేసి, గ్రామాలను ఎంపిక చేసి, అధ్యయన ప్రయోజనం కోసం బృందాలను గ్రామాలకు పంపడం జరుగుతుందని ఆయన తెలిపారు. గ్రామాల క్షేత్ర అధ్యయనాన్ని సద్వినియోగం చేసుకొని, ప్రజల స్థితిగతులను మెరుగుపరిచే చర్యలు అధికారులు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సిఇఓ ఎస్. వినోద్, ఎంసీఆర్హెచ్ఆర్డీ జిల్లా ట్రైనింగ్ నోడల్ అధికారి ఆనంద్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# విధినిర్వాహణలో విద్యుత్ ఉద్యోగుల పనితీరు సూపర్

## విద్యుత్ఉద్యోగుల ప్రతిభకు నీరాజనాలు పలుకుతున్న ప్రజలు

వి.ఆర్.పురం, తెలంగాణ ముచ్చట్లు : విధినిర్వాహణలో విద్యుత్ ఉద్యోగుల ప్రతిభకు ప్రజలు నీరాజనాలు పలుకుతున్నారు.అసలే వరదలు ఆపై భారీ వర్షాలు,ఐనాఎక్కడా తగ్గలేదు,విలీన మండలాల ప్రజలకు,వరదల్లో నిరంతరం విద్యుత్ సౌకర్యాలు కల్పించి శభాష్ అనిపించారు.నేడు కూనవరం పోలీస్ స్టేషన్ వెనుక సైడ్ ఉన్న నీటిలో మునిగి ఉన్న వైర్లను సరిచేసి,వి.ఆర్.పురం మండలానికి 11 కె.వి.ఫీడర్ లోకి మార్చడం జరిగిందని విద్యుత్ శాఖ అధికారులు తెలియజేశారు. ఏది ఏమైనా ఇంత ఇబ్బందుల్లో కూడా నిరంతరం విద్యుత్ అందించి ప్రతీ ఒక్క ఉద్యోగికి సర్వదా కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

# ఢిల్లీ ఐఎఎస్ కోచింగ్ సెంటర్ ప్రమాదం

## - సుప్రీంలో పిటిషన్ వేసిన విద్యార్థులు
## - ఘటనపై సిఎం రేవంత్ రెడ్డి తీవ్ర సంతాపం

న్యూఢిల్లీ,తెలంగాణ ముచ్చట్లు : ఢిల్లీ రాజేంద్రనగర్ యూపీఎస్సీ అభ్యర్థుల మృతి కేసు సుప్రీంకోర్టుకు చేరింది. యూపీఎస్సీ అభ్యర్థి అవినాశ్ దూబే సుప్రీంలో పిటిషన్ దాఖలు చేశారు. ప్రాథమిక హక్కులను కాపాడాలని అభ్యర్థిస్తూ సీజేఐకి దరఖాస్తు చేశారు. మున్సిపాలిటీ ఉదాసీనత కారణంగా ఓల్డ్ రాజేంద్రనగర్, ముఖర్జీనగర్ ప్రాంతాల్లో వర్షపు నీరు నిలిచిపోతుందని వెల్లడించారు. ఈ పరిస్థితి ముగ్గురు అభ్యర్థుల మరణానికి కారణమైందని ఆవేదన చెందారు. వర్షం పడితే మోకాళ్ల లోతు నీటిలో నడవాల్సి వస్తోందని వెల్లడించారు. విద్యార్థుల ప్రాణాలకు భద్రత లేదని రాజేంద్రనగర్ ఘటన రుజువు చేసిందని యూపీఎస్సీ అభ్యర్థి అవినాశ్ దూబే ఆవేదన వ్యక్తం చేశారు. గత శనివారం ఢిల్లీలో కురిసిన భారీ వర్షాల కారణంగా ఓల్డ్ రాజేంద్రనగర్‌లోని రావూస్ ఐఏఎస్ కోచింగ్ సెంటర్ బేస్‌మెంట్ మునిగిపోయింది. ఈ ఘటనలో ముగ్గురు యూపీఎస్సీ అభ్యర్థులు మృత్యువాతపడ్డారు. శనివారం సాయంత్రం 7 గంటల ప్రాంతంలో.. కోచింగ్ సెంటర్‌లోకి వరద నీరు పోటెత్తింది.

ఆ సమయంలో కొందరు విద్యార్థులు ఆ కోచింగ్ సెంటర్‌లోని బేస్‌మెంట్‌లో ఉన్న లైబ్రరీలో చదువుకుంటున్నారు. వారంతా చదువులో నిమగ్నమై ఉండగా వరద నీరు చుట్టుముట్టింది. అక్కడ ఉన్నవారిలో కొంతమంది తప్పించుకోగా.. బీహార్‌కు చెందిన తానియా సోని (25), ఉత్తరప్రదేశ్‌కు చెందిన శ్రేయ యాదవ్ (25), కేరళకు చెందిన నెవిన్ డాల్విన్ (28) మృతి చెందారు. విషయం తెలియగానే ఢిల్లీ పోలీసులు, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు అక్కడికి చేరుకుని.. వరదలో చిక్కుకున్న విద్యార్థులను బయటికి తీసే ప్రయత్నం చేసినా ఫలితం లేకపోయింది. ప్రమాదం నేపథ్యంలో కోచింగ్ సెంటర్ యజమాని అభిషేక్ గుప్తా, సెంటర్ కో-ఆర్డినేటర్ దేశ్‌పాల్ సింగ్‌ను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. భారత న్యాయ సంహిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. అయితే రావూస్ ఐఏఎస్ కోచింగ్ సెంటర్ నిర్మాణంలో నిబంధనల ఉల్లంఘన జరిగినట్టు అధికారులు గుర్తించారు. నిబంధనలకు విరుద్ధంగా అక్కడ లైబ్రరీ ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఐదుగురు నీటిని తోడిపోసే యంత్రాలతో హుటాహుటిన అక్కడికి చేరుకున్నారు. కానీ, లోపలి నుంచి నీరు తోడి బయటకు పోద్దామంటే.. అప్పటికే వాననీటితో రోడ్డు నిండిపోయింది. దీంతో ఆ నీరు పోయేదాకా వేచి ఉండి, ఆ తర్వాత బేస్‌మెంట్‌లోంచి నీటిని బయటకు పంప్ చేశామని అగ్నిమాపక సిబ్బంది తెలిపారు. ఢిల్లీ ఘటనపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ స్పందిస్తూ మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే రావూస్ ఐఏఎస్ కోచింగ్ సెంటర్‌ను వరద నీరు ముంచెత్తిన ఘటనలో ముగ్గురు విద్యార్థులు మృతి చెందడంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వ్యవస్థల వైఫల్యం వల్లే ఈ ప్రమాదం జరిగిందని ఆయన ఆరోపించారు. మరోవైపు ముగ్గురు సివిల్స్ అభ్యర్థుల మృతిపట్ల ఢిల్లీలో విద్యార్థులు ఆందోళనకు దిగారు. కాగా... రావూస్ కోచింగ్ సెంటర్ నిర్లక్ష్యం కారణంగా ముగ్గురు విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనతో అప్రమత్తమైన అధికారులు పాత రాజేంద్రనగర్ వద్ద కోచింగ్ సెంటర్లను ఆదివారం పరిశీలించారు. సరైన భద్రతా ప్రమాణాలు పాటించని 13 కోచింగ్ సెంటర్లకు అధికారులు సీల్ వేశారు.

# తెలంగాణ కమర్షియల్ ట్యాక్స్‌లో భారీ కుంభకోణం

## - జిఎస్టీ చెల్లింపుల్లో అక్రమాల గుర్తింపు -మాజీ సిఎస్ సోమేశ కుమార్‌పై కేసు నమోదు

హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు : తెలంగాణ కమర్షియల్ ట్యాక్స్‌లో భారీ కుంభకోణం జరిగిందని గుర్తించిన అధికారులు కేసు నమోదు చేసారు. కమర్షియల్ ట్యాక్స్ ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ చెల్లింపులో అక్రమాలు జరిగాయని గుర్తించిన అధికారులు కేసు నమోదుచేశారు. ఈ కుంభకోణంలో మాజీ సీఎస్ సోమేష్‌కుమార్‌తో పాటు పలువురు కీలక పాత్ర పోషించారని కేసులు నమోదు చేశారు. ఈ కుంభకోణంలో వందకోట్ల వరకు అక్రమాలు జరిగినట్టు భావిస్తున్నారు. దాదాపు 75 కంపెనీలు ఇందులో భాగమై ఉన్నట్టు తేల్చారు. సాఫ్ట్‌వేర్ లో మార్పులు చేసి కుంభకోణానికి పాల్పడినట్టు ఫోరెన్సిక్ ఆడిట్‌లో తేలింది. ఇందులో తెలంగాణల బేవరేజెస్ కార్పొరేషన్ కూడా ఉందని సమాచారం. ఇందతా అప్పట్లో సీఎస్‌గా ఉన్న సోమేష్‌కుమార్ సూచనలతోనే ట్యాక్స్ పేమెంట్ సాఫ్ట్‌వేర్‌లో మార్పులు ఇతర చర్యలు తీసుకున్నారని అధికారులు గుర్తించారు. అందుకే ఈ కేసులో సోమేష్‌కుమార్‌తోపాటు ఐఐటీ హైదరాబాద్ అసోసియేట్ ప్రొఫెసర్ శోభన్‌బాబు, కమర్షియల్ ట్యాక్స్ అడిషనల్ కమిషనర్ కాశీ విశ్వేశ్వరరావు, డిప్యూటీ కమిషనర్ ఎ.శివరామ ప్రసాద్, పిలాంటో టెక్నాలజీస్‌పై కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో సోమేశ్‌కుమార్‌పై హైదరాబాద్ సీసీఎస్ పోలీసులు కేసు నమోదు చేశారు. పన్ను ఎగవేతదార్లకు వీరు సహకరించడం ద్వారా రూ.వేల కోట్ల అక్రమాలు జరిగినట్లు ఆశాఖ జాయింట్ కమిషనర్ రవి కానూరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ కేసు నమోదైంది. ఒక్క తెలంగాణ బెవరేజెస్ కార్పొరేషన్ పన్ను ఎగవేత ద్వారానే వాణిజ్యపన్నుల శాఖకు రూ.1,000కోట్లకుపైగా నష్టం వాటిల్లగా.. మరో 11 ప్రైవేటు సంస్థలు సుమారు రూ.400కోట్లు ఎగవేసినట్లు ప్రాథమికంగా వెల్లడైనట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఎఫ్ఐఆర్‌లోని వివరాల మేరకు.. మానవ వనరులను సరఫరా చేసే బిగ్‌లీప్ టెక్నాలజీస్ అండ్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ పన్ను చెల్లించకుండానే రూ.25.51కోట్ల ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ తీసుకుని మోసానికి పాల్పడినట్లు తేలిన నేపథ్యంలో వాణిజ్యపన్నుల శాఖ అంతర్గతంగా విచారణ జరిపింది. వాణిజ్యపన్నులశాఖకు సాంకేతికతను అందించే సర్వీస్ ప్రొవైడర్‌గా ఐఐటీ హైదరాబాద్ వ్యవహరించింది. తెలంగాణలో పన్ను చెల్లింపుదారులు నమోదు చేసే ఐటీ రిటర్న్‌ల్లో అక్రమాలను గుర్తించడంతోపాటు డేటాను విశ్లేషించడం సర్వీస్‌ప్రొవైడర్ చేయాల్సిన పని. పన్నుచెల్లింపు దారుల్లో ఎవరైనా అక్రమాలకు పాల్పడితే సర్వీస్ ప్రొవైడర్ రూపొందించిన 'స్క్రూటినీ మాడ్యూల్' గుర్తించాల్సి ఉంటుంది. కానీ బిగ్‌లీప్ టెక్నాలజీస్ అక్రమాలకు పాల్పడినా ఈ మాడ్యూల్ గుర్తించలేదు. వాణిజ్య పన్నుల శాఖ అంతర్గత విచారణలో తీగ లాగితే డొంక కదిలింది.బిగ్‌లీప్ అక్రమాల నేపథ్యంలో వాణిజ్యపన్నుల శాఖ నియమించిన ఓ అధికారి గతేడాది డిసెంబరు 26న ఐఐటీ హైదరాబాద్ ప్రాంగణంలో విచారణ జరిపారు. అప్పటి రెవెన్యూ స్పెషల్ చీఫ్ సెక్రెటరీతోపాటు ఎస్.వి.కాశీవిశ్వేశ్వరరావు, శివరామప్రసాద్‌ల మౌఖిక ఆదేశాల మేరకు అక్రమాలను గుర్తించకుండా సాఫ్ట్‌వేర్‌లో మార్పులు చేసినట్లు ఆయన తన నివేదికలో పేర్కొన్నారు. ఐజీఎస్టీలో అక్రమాలను గుర్తించకుండా సాఫ్ట్‌వేర్‌లో మార్పులు చేసిన కారణంగా ప్రభుత్వ ఖజానాకు నష్టం వాటిల్లినట్లు వివరించారు. అలాగే ఐఐటీ హైదరాబాద్ ప్రాంగణంలోని ప్లియాంటో టెక్నాలజీస్ సంస్థ వాణిజ్య పన్నుల శాఖ వ్యవహారాలను పర్యవేక్షిస్తున్నట్లు నివేదికలో వెల్లడించారు. ఈ నివేదిక ఆధారంగా కాశీవిశ్వేశ్వరరావు, శివరామప్రసాద్, ప్లియాంటో టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్‌ను వాణిజ్యపన్నుల శాఖ వివరణ కోరింది. సోమేశ్‌కుమార్ ఆదేశాలతోనే తాము సాఫ్ట్‌వేర్‌లో

మార్పులు చేయాలని సూచించినట్లు వారిద్దరు వివరణ ఇచ్చారు. వాణిజ్యపన్నుల శాఖకు సంబంధించి తామెలాంటి సాఫ్ట్‌వేర్‌ను అభివృద్ధి చేయలేదని ప్లియాంటో టెక్నాలజీస్ సంస్థ వివరణ ఇచ్చింది. ఈనేపథ్యంలో తమ శాఖకు, ఐఐటీ హైదరాబాద్‌కు జరిగిన ఒప్పందం గురించి మరింత లోతుగా వివరాలు రాబట్టేందుకు జనవరి 25న స్టేట్ ఆడిట్ డిపార్ట్‌మెంట్ డైరెక్టర్‌కు వాణిజ్యపన్నులశాఖ ఉన్నతాధికారులు లేఖ రాశారు. పలు లోపాలున్నట్లు ఆడిట్ డిపార్ట్‌మెంట్ నివేదిక ఇచ్చింది. డేటా అంతా ఐఐటీ హైదరాబాద్ నియంత్రణలోనే ఉన్నట్లు.. డేటాలో అవసరమైనప్పుడు మార్పులు చేసేందుకు అవకాశముందని వెల్లడించింది. మరోవైపు ఐఐటీ హైదరాబాద్ నిర్వహణలో ఉన్న డేటాబేస్, ఆడిట్ అప్లికేషన్ల గురించి సీడాక్ నుంచి సైతం వాణిజ్యపన్నుల శాఖ నివేదిక తెప్పించింది. ఈనేపథ్యంలో సీడాక్, ఐఐటీ హైదరాబాద్, వాణిజ్యపన్నుల శాఖ ఉన్నతాధికారుల మధ్య జనవరి 30న ఒక సమావేశం జరిగింది. 'స్పెషల్ ఇనిషియేటివ్స్' పేరిట ఏర్పాటైన వాట్సప్ గ్రూప్ నుంచి ప్రాజెక్ట్ ఇన్వెస్టిగేటర్ ప్రొ.శోభన్‌బాబుకు తరచూ ఆదేశాలు వచ్చేవని ఆ సమావేశంలో వెల్లడైంది. ఆ గ్రూప్‌లో సోమేశ్‌కుమార్, కాశీవిశ్వేశ్వరరావు, శివరామప్రసాద్ సభ్యులుగా ఉన్నట్లు తేలింది. వాట్సప్ గ్రూప్ ఏర్పాటు వెనక ఉద్దేశం గురించి వాణిజ్యపన్నుల శాఖ మరోసారి కాశీవిశ్వేశ్వరరావు, శివరామప్రసాద్‌ల నుంచి వివరణ కోరింది. సోమేశ్‌కుమార్ పర్యవేక్షణలోనే ఏర్పాటైన ఆ గ్రూప్‌ను 2022 డిసెంబరులోనే నిలిపివేశామని వారిద్దరు సమాధానమిచ్చారు. అయితే 2024 ఫిబ్రవరి వరకు ఆ వాట్సప్ గ్రూప్‌లో కార్యకలాపాలు నడిచాయని తేలడంతో ఫొటోలు, వీడియోలతో కూడిన చాట్ హిస్టరీని సమర్పించాలని వాణిజ్యపన్నుల శాఖ ఉన్నతాధికారులు వారిద్దరికి అత్యవసర మెమో జారీ చేశారు. ఐజీఎస్టీ నష్టాలకు సంబంధించిన పలు నివేదికలను వాటిలో గుర్తించారు. అలాగే జీఎస్టీ చెల్లింపుల్లో అక్రమాల కేసుల్లోనూ రిజిస్ట్రేషన్లను రద్దు చేయొద్దనే ఆదేశాలున్నట్లు తేలింది. వారిద్దరి సెల్‌ఫోన్లను ఉన్నతాధికారులు జప్తు చేశారు. వారిద్దరు హైకోర్టును ఆశ్రయించగా వారి పిటిషన్‌ను న్యాయస్థానం కొట్టివేసింది. మరోవైపు ఫోరెన్సిక్ ఆడిట్ సక్రమంగా జరిగేలా చూసేందుకు ప్రాజెక్టు ఇన్వెస్టిగేటర్‌ను మార్చాలని ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్‌కు వాణిజ్యపన్నుల శాఖ లేఖ రాసింది. అలాగే అప్పటి స్పెషల్ చీఫ్ సెక్రెటరీ ఎప్పటికప్పుడు ఇచ్చిన సూచనల మేరకే తాము నడుచుకున్నామని పేర్కొంటూ అందుకు సంబంధించిన కొన్ని ప్రతుల్ని వాణిజ్యపన్నుల శాఖకు ఐఐటీ హైదరాబాద్ పంపించింది. ఎస్‌జీఎస్టీ, సీజీఎస్టీలకు సంబంధించిన డ్రాఫ్ట్ నోటీసుల గురించి మాత్రమే ఆ ప్రతుల్లో ఉన్నట్లు తేలింది.

### గోదావరి, పెద్దవాగు ప్రాజెక్టు, వరదముంపు బాధితులకు

# నష్టపరిహారం ఇవ్వాలంటూ అఖిలపక్షం ఆధ్వర్యంలో ధర్నా



కుక్కునూరు డివిజన్, తెలంగాణ ముచ్చట్లు :సోమవారం నాడు, సిపిఐ ఎంఎల్ మాసులైన్ ప్రజా పందా సిపిఐ, సిపిఎం, అఖిలపక్ష పార్టీల నాయకత్వాన తిరుమలాపురం, నార్ల వరం,తాటుకూరు గొమ్ము , రేపాక గొమ్ము ,కట్కూర్, కోయిదా ,రుద్రమకోట ,మేడేపల్లి, రామవరం, గోదావరి పెద వాగు ప్రాజెక్టు వరద బాధితులకు, పోల వరం ముంపు నిర్వ సితులకు ముంపు తో సంబంధం లేకుండా అన్ని గ్రామాల నష్ట పరిహారం ఇవ్వాలంటూ వేలేరు పాడు తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించడం జరిగింది. చల్ల వారి గూడెం వద్ద పునరావస కాలనీలో ఉంటున్న , పోలవరం నిర్వాసితులకు కూడా , తాడు వాయి, స్వర్ణ వారి గూడెం, దర్భ గూడెం, రౌతుగూడెం , ముప్పి న వారి గూడెం, నివాసం ఉ ంటున్న బు రెడ్డి గూడెం, కొయి దాగ్రామా ల కు గతంలోఇచ్చినట్లు, గో దా వరి వరద ముంపు గ్రామాల కుటుంబాలకు రాష్ట్ర ఎన్డీఏ ప్రభుత్వం ప్రకటించిన 3000 రూపాయలు ఇవ్వాలని , ఆందోళనకారులు పెద్ద ఎత్తున నినాదాలు చేసినారు. , వేలేరుపాడు ఈ ధర్నా కార్యక్రమానికి కన్నాయ గుట్ట, పడమరమెట్టగూడెం, నార్లవరం కాలనీ, గుండ్ల మడుగు,కొత్తూరు, వేలేరుపాడు గ్రామాల నుండి వచ్చిన 300 మంది ప్రజ ల తో ధర్నా నిర్వహించి, అఖిలపక్షం ఆధ్వర్యంలో జంగారెడ్డిగూడెంఆర్ డి ఓ కె అద్దయ్యకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. బియ్యం,నూ నే, పప్పు, నిత్యా వ సర వస్తువు లు నెల రోజుల వరకుఉచితం గా ఇవ్వా లని అఖిల పక్ష నాయ కులు కోరా రు. వరద బాధితుల కు ప్రభుత్వం ఇవ్వా లిసిన 3000/రూ పా యలు.. తక్ష ణ మే ఇవ్వా లని, జాప్యం చేసినయెడ ల ఉద్యమాన్ని తీవ్ర తరం చేస్తా మని పేర్కొన్నారు. ఈ కార్య క్రమం లో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్... ప్రజా పంథా రాష్ట్ర నాయకులు %౦ఎ% గౌస్, డివిజన్ నాయ కులు కే వీరా స్వామి,కే ముత్యాల రావు, నార్ల వరం - సర్పంచ్,, ఎంపీటీసీ, కే,రంగమ్మ,కే, రత్తమ్మ,, తిరు మ లా పురం సర్పంచ్ విజయ, సిపిఐ జిల్లా నాయకులు కారం దారయ్య, సిపిఐ మండల కార్యదర్శి బాడి స రాము, రామ వరం సర్పంచ్ పిట్టా ప్రసాద్, సి ఐ టి యు జిల్లా కార్య దర్శి,యం దుర్గా రావు, సిపిఎం మండల కార్య దర్శి ధర్మల రమేష్, ఏఐవైఎఫ్ మండల నాయకు లు మిరియాల రాము, వైసిపి మండల నాయకు లు కంజా అప్పా రావు, పి ఓ డబ్ల్యు నాయకు రా లు ఎస్.కెమున్నీ తది తరులు పాల్గొన్నారు.

# మానవ అక్రమ రవాణా హేయమైన చర్య

## - అందరం కలిసి కట్టుగా అక్రమ రవాణాను నిర్మూలిద్దాం
## - అడిషనల్ అండ్ అడ్మిన్ డీసీపీ నరేష్ కుమార్
## - మానవ అక్రమ రవాణాపై గోడ పత్రిక ఆవిష్కరణ




ఖమ్మం, తెలంగాణ ముచ్చట్లు : మానవ అక్రమ రవాణా హేయమైన చర్య అని దానిని అందరం కలిసి కట్టుగా నిర్మూలించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అడిషనల్ అండ్ అడ్మిన్ డీసీపీ నరేష్ కుమార్ అన్నారు. మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం(జూలై 30)ను పురస్కరించుకుని యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ (ఏఐడీ) సంస్థ, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఆధ్వర్యంలో సోమవారం మానవ అక్రమ రవాణాకు వ్యతిరేకంగా రూపొందించిన గోడ పత్రికను డీసీపీ నరేష్ కుమార్ ఖమ్మం కమిషనరేట్ కార్యాలయంలోని తన చాంబర్లో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మానవ అక్రమ రవాణాపై ప్రతి సంవత్సరం జూలై 30న అవగాహన పెంచడానికి, అక్రమ రవాణా బాధితుల హక్కులను ప్రోత్సహించడానికి, రక్షించడానికి ఈలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. మానవ అక్రమ రవాణా, ఆధునిక బానిసత్వం, దోపిడీని నియంత్రించడానికి కృషిచేయాలని అన్నారు. వ్యక్తుల అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా యునైటెడ్ స్టేట్స్ యొక్క జాతీయ మానవ అక్రమ రవాణా అవగాహన దినోత్సవంను ప్రతి సంవత్సరం నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అత్యవసర సమయాల్లో డయల్ 100, 1098, 112, 87126 56858 తదితర నెంబర్లకు ఫోన్ చేసి తక్షణ సహాయం పొందొచ్చని తెలిపారు. ఐక్యరాజ్యసమితి తీర్మానం ద్వారా వ్యక్తుల అక్రమ రవాణాకు వ్యతిరేకంగా ప్రపంచ దినోత్సవం స్థాపించబడి 2014లో మొదటిసారిగా నిర్వహించబడిందని అన్నారు. మానవ అక్రమ రవాణాను అందరం కలిసి అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పోలీస్ యాంటీ హ్యూమన్ ట్రాకింగ్ యూనిట్ ఇంచార్జ్ సిఐ బాలాజీ, యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ డైరెక్టర్ పిఎస్ఎస్ హరి ప్రసాదరావు, కో-ఆర్డినేటర్స్ శ్రీనివాస్, రాజేష్, ఏ.హెచ్.టి.యు సభ్యులు నరసింహారావు, కుటుంబరావు తదితరులు పాల్గొన్నారు.

# శరవేగంతో విద్యుత్ పునరుద్ధరణ పనులు

## ఎస్ ఇ ఆదేశాలతో కదిలిన సిబ్బంది



కుక్కునూరు, తెలంగాణ ముచ్చట్లు :గోదావరి వరదల కారణంగా దెబ్బతిన్న విద్యుత్తు లైన్లు ను వరద తగ్గుముఖం పడుతుండడంతో ఎస్ ఇ సాల్మన్ రాజ్ ఆదేశాల మేర వరద నీటిలోనే మండల విద్యుత్ శాఖ సిబ్బంది పడవలపై వెళ్లి గోదావరి వరద ముంపు గ్రామాలకు విద్యుత్ సౌకర్యం కల్పించేందుకు సోమవారం నాడు మరమ్మత్తులు చేపట్టటం జరుగుతుంది, చిగురుమామిడి నుంచిఎడవెల్లి వెళ్లే 11కెవిలైన్ పెట్రోలింగ్ వర్క్ ప్రారంభించారు, జంగారెడ్డిగూడెం ఇ ఇ రాధాకృష్ణ నేతృత్వంలో సిబ్బంది, గోదావరి వరద నీటిలోనే పడవలపై లైను మరమ్మత్తులు చేపట్టడం జరుగుతుంది, ఇప్పటికే వరదల కారణంగా గత 15 రోజుల నుంచి ఆయా గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోయిన వరద బాధితులు నానా ఇబ్బందులు పడ్డాసంగతి అందరికీ తెలిసిందే!అయితే వరదలుతగ్గినతక్షణం అక్కడ ప్రజలకు ఏ విధమైన విద్యుత్ సమస్యలు లేకుండా! సరఫరాను కొనసాగించాలని సాల్మన్ రాజు ఆదేశాల మేర పనులను నిరవధికంగా కొనసాగిస్తున్నారు.

తెలంగాణ TELANGANA MUCHATLU
అనునిత్యం ప్రజల పక్షం
TELTEL12273
ముచ్చట్లు
తెలుగు దిన పత్రిక

# అంబేద్కర్ జీవితం ఆదర్శనీయం

## - పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడమే ఆయన లక్ష్యం
## -డా"బి,ఆర్, అంబేద్కర్ జీవితం నాటక ప్రదర్శన





**తలకొండపల్లి, తెలంగాణ ముచ్చట్లు :** కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండల కేంద్రంలోని స్థానిక దేవకి గార్డెన్ లో ఆదివారం రాత్రి అంబేద్కర్ నాటిక ప్రదర్శన నిర్వహించారు. అంబేద్కర్ పూలే జ్ఞాన జాతర కమిటీ, డి బి ఎస్ యు, రైతు సంఘం సంయుక్తంగా జి సుధాకర్, కానుగుల వెంకటయ్య ,నిర్వహించిన ఈ నాటిక కార్యక్రమాలలోనాటిక ప్రదర్శన సమావేశంలో దాస్ రామ్ నాయక్, శ్రీనివాస్ బహుదూర భారతరత్న డాక్టర్ భీంరావు రాంజీ జీవితం దేశ ప్రజలందరికీ ఆదర్శనీయమని ఎల్ హెచ్ పి ఎస్ జాతీయ నాయకులు, దాస్ రామ్ నాయక్, రాష్ట్ర దళిత నాయకులు శ్రీనివాస్ బహదూర్ లు అన్నారు. ఎల్ హెచ్ పి ఎస్ జాతీయ నాయకులు దాసరి నాయక్, దళిత సంఘాల రాష్ట్ర నాయకులు శ్రీనివాస్ బహదూర్ లో ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తన జీవితంలోని అన్ని అవకాశాలు ఉన్నప్పటికీ వాటిని వదులుకొని దళిత బహుజన అణగారిన వర్గాల జాతుల కోసం అభ్యున్నతి అభివృద్ధి కోసం తన జీవితాన్ని త్యాగం చేశాడని వారన్నారు. ఎంతో ఉన్నత చదువులు విద్యావేత్త రాజకీయ శాస్త్ర, మేధావి, ఆర్థిక వేత్త తోపాటు జ్ఞానానికి అతడు సింబల్గా నిలచడం ఆదర్శనీయమని వారు కొనియాడారు అనంతరం అభ్యుదయ కళ మండలి ఆధ్వర్యంలో అంబేద్కర్ జీవితం, చదువు ఉద్యోగం విదేశాల్లో జీవనం, స్వాతంత్ర పోరాటంలో నిర్వహించిన పాత్ర, కుటుంబీకులతో పడ్డ కష్టాలు తదితర అంశాల పట్ల నాటిక ప్రదర్శనలో కళ్ళకు కట్టినట్లు ప్రదర్శించారు. ఇక్కడికి వచ్చిన ప్రతి ఒక్కరు నాటిక పూర్తిగా విని ఆనందం ఆశ్చర్యం వ్యక్తపరిచాయ. ఈ కార్యక్రమంలో పూలే జ్ఞాన జాతర వ్యవస్థాపకులు జీ సుధాకర్, సిపిఎం నాయకులు కానుగుల వెంకటయ్య, అంబేద్కర్ పూలే జాతర కమిటీ జిల్లా అధ్యక్షులు దరువుల శంకర్, ఎంపీటీసీల ఫోరం మండల కన్వీనర్ జోగు రమేష్, తలకొండపల్లి మాజీ సర్పంచ్ పెరుమాల లలిత జోతయ్య, మోహన్ రెడ్డి, నాయకులు కానుగుల జంగయ్య, బాలయ్య, టైగర్ జంగయ్య, నరసింహ ,అశ్వ యాదయ్య, పోతుగంటి మల్లేష్, వెంకటయ్య తో పాటు ఆయా గ్రామాల అంబేద్కర్ సంఘం ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా తొట్టెల ఊరేగింపు..

## - తెలంగాణ సంస్కృతికి ప్రతీక బోనాలు
## - బోనాల పండగ ఊరంతా సందడి





**రాజేంద్రనగర్,తెలంగాణ ముచ్చట్లు :** బోనాల పండుగ తెలంగాణ సంస్కృతికి ప్రతీకని రాజేంద్రనగర్ నియోజకవర్గం కంటెస్టెంట్ ఎమ్మెల్యే, డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని గగన్ పహాడ్,బాబుల్ రెడ్డినగర్ బస్తీలలోని పోచమ్మ,మైసమ్మ ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం గగన్ పహాడ్,బాబుల్ రెడ్డినగర్ బస్తీలోని పోచమ్మ,మైసమ్మ ఆలయాలలో డప్పుల దరువుకు అనుగుణంగా విన్యాసాలు..శివసత్తులు పూనకాలు..పోతురాజుల నృత్యాల మధ్య తొట్టెల ఊరేగింపు కన్నుల పండువగా ఘనంగా జరిగాయి.ఫలహారం బండి,తొట్టెల ఊరేగింపును తోకల శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించి,నృత్యం చేస్తు అందరిని ఉత్తేజపరిచారు.ఫలహారం బండి,తొట్టెల ఊరేగింపు గగన్ పహాడ్,బాబుల్ రెడ్డినగర్ పురవీధుల్లో ఘనంగా జరిగింది.తొట్టెల ఊరేగింపులో అడుగడుగున జయజయధ్వనాల మధ్య భక్తులు స్వాగతించారు.ఈ సందర్భంగా యువత ఉత్సాహపూరిత వాతావరణం మధ్య నృత్యాలు చూపరుల దృష్టిని ఆకట్టుకున్నది.డప్పువాయిద్యాల హోరులో జై మాతాజీకి జై,బోనాల అమ్మవారికి జేజేలు,జై తెలంగాణ అంటూ నినాదాలు వీదుల్లో హోరెత్తాయి.పోతరాజులు వీరంగం ప్రత్యేక ఆకర్షణ.. తొట్టెలను చూసేందుకు భక్తులు ఎంతో ఆసక్తి చూపారు.ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ...అమ్మవారి దయవల్ల ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని పేర్కొన్నారు. తెలంగాణ బోనాల మన సంస్కృతి, సంప్రదాయలను అద్దంపడుతున్నాయని,ఈ సందర్భంగా ప్రజలకు తోకల శ్రీనివాస్ రెడ్డి బోనాల శుభాకాంక్షలు తెలియజేశారు.అమ్మవారి దయా, చల్లని చూపుతో అందరూ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.ఈ తొట్టెల ఊరేగింపులో తలారి చిన్న,శివ కుమార్,రమేష్ రెడ్డి,సెంట్రింగ్ శ్రీను,శేఖర్, శంకర్,సోమ శ్రీను,కమిటీ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# టైక్వాండోలో సత్తా చాటిన మచిలీపట్నం బాలిక



**మచిలీపట్నం,తెలంగాణ ముచ్చట్లు :** ఈనెల 28వ తేదీన విజయవాడ లయోలా కాలేజ్ ఇండోర్ స్టేడియంలో జరిగిన అండర్ 14 (38 కేజీల లోపు) బాలికల విభాగంలో జిల్లా స్థాయి టైక్వాండో పోటీలలో మచిలీపట్నం జనశక్తి నగర్ కు చెందిన విశ్వనాథపల్లి శ్రావణి బంగారు పతకం సాధించి సత్తా చాటారని రాష్ట్రస్థాయి చీఫ్ కోచ్ ఈశ్వర్ ఆశీస్సులతో మచిలీపట్నంలో స్థాపించబడిన శ్రీ వెంకటేశ్వర టైక్వాండో అకాడమీ కోచ్ అరవింద్ సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు.స్థానిక మచిలీపట్నంలేడీయాంప్తిల్ బాలికల ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విశ్వనాథపల్లి శ్రావణి ఆగస్టు రెండో తేదీ నుంచి జరగనున్న రాష్ట్రస్థాయి టైక్వాండో పోటీల్లో పాల్గొననున్నారు. మచిలీపట్నంకు చెందిన ఈ బాలిక టైక్వాండలో విశేష ప్రతిభ చూపడంతో బాలిక తండ్రి విశ్వనాథపల్లి శరత్, లేడీ యాంప్తిల్ బాలికల ఉన్నత పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, సహచర విద్యార్థులు స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

# సింగరేణి పాఠశాలలో సీబీఎస్ఈ బోధనకు దరఖాస్తును పరిశీలిస్తున్నకేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ

## - త్వరలోనే సింగరేణి పాఠశాలను పరిశీలించనున్న కేంద్ర బృందం
## - వచ్చే ఏడాది నుండి ప్రయోగాత్మకంగా ఆర్జీ-2 సెక్టార్-3 సింగరేణి పాఠశాలలో సీబీఎస్ఈ బోధన ప్రారంభం
## - ఛైర్మన్ అండ్ ఎండీ ఎన్.బలరామ్ వెల్లడి

**భద్రాద్రి కొత్తగూడెం, తెలంగాణ ముచ్చట్లు :** సింగరేణి ఉద్యోగుల పిల్లలకు, పరిసర ప్రాంత విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలు గల మరింత నాణ్యమైన విద్యను అందించాలన్న ఉద్దేశంతో సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ ఆదేశంతో సింగరేణి పాఠశాలలో వచ్చే విద్యా సంవత్సరం నుండి సీబీఎస్ఈ విద్యా బోధనను ప్రవేశపెట్టడానికి యాజమాన్యం ముమ్మర ప్రయత్నాలు ప్రారంభించింది. తొలుత రామగుండం-2 ఏరియాలోని యైటింక్లైన్ కాలనీలో ఉన్న సెక్టార్-3 సింగరేణి పాఠశాలలో సీబీఎస్ఈ బోధనను ప్రవేశ ప్రవేశపెట్టేందుకు సన్నద్ధమైంది. ఈ మేరకు కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ ఆధీనం లోని సెంట్రల్ బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్( సీబీఎస్ఈ)కు దరఖాస్తు సమర్పించింది. ఈ విషయాన్ని ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ సోమవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర సెకండరీ విద్య విధానం నుండి సీబీఎస్ఈ (సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్) విధానంలోకి సింగరేణి పాఠశాలల్లో బోధన జరుపుకోవడానికి తమకు ఎటువంటి అభ్యంతరం లేదని రాష్ట్ర విద్యాశాఖ నుండి ఒక అనుమతి లేఖను(నో ఆబ్జెక్షన్ సర్టిఫికెట్) కూడా సింగరేణి సంస్థ పొందింది. ఈ లేఖను జతపరుచుతూ సీబీఎస్ఈ బోర్డుకు గత వారం ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు సమర్పించింది. తమ పాఠశాలలో వచ్చే ఏడాది నుండి సీబీఎస్ఈ బోధనకు అనుమతి ఇవ్వాలని సింగరేణి సంస్థ కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖను కోరింది.ఈ లేఖను స్వీకరించిన కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ పరిధిలోని సీబీఎస్ఈ ప్రధాన కార్యాలయం నుంచి త్వరలోనే ఒక ఉన్నతస్థాయి బృందం సింగరేణి పాఠశాల పరిశీలనకు రానుంది. ఆ బృందం వారు సింగరేణి పాఠశాలను సందర్శించి అక్కడ ఉన్న తరగతి గదులను, పాఠశాల క్రీడా మైదానం , ప్రయోగ శాలలు, ఇతర మౌలిక వసతులు తదితర అన్ని అంశాలను పరిశీలించి తమ శాఖ ఉన్నతాధికారులకు నివేదిస్తారు. ఈ పని రానున్న మూడు నెలల్లో పూర్తయ్యే అవకాశం ఉంది. అనంతరం కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ ఇక్కడి వసతులపై సంతృప్తి చెందినట్లయితే ప్రాథమికంగా రామగుండం-2 ఏరియాలోని సెక్టార్-3 సింగరేణి పాఠశాలలో సీబీఎస్ఈ బోధనను ప్రారంభించేందుకు అనుమతించే అవకాశం ఉంది. ఇదే పాఠశాలలో గత ఏడాది పదో తరగతిలో 100 శాతం ఉత్తీర్ణత సాధించిన విషయం తెలిసిందే. కార్మికుల పిల్లలకు అత్యుత్తమ విద్య కోసం సీబీఎస్ఈ బోధనను సింగరేణి పాఠశాలల్లోని విద్యార్థులకు అందించాలని సంస్థ ఛైర్మన్ భావించారు. మొదట సెక్టార్-3 పాఠశాలలో సీబీఎస్ఈ బోధన ప్రారంభించాలని, అనంతరం శ్రీరాంపూర్ ఏరియాలోనూ దీన్ని అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించారు. ఈ మేరకు ఇప్పటికే సింగరేణిలో ఉన్న అన్ని ఉన్నత పాఠశాలలను ఆధునికీకరణ ప్రక్రియ ప్రారంభించారు. మౌలిక సదుపాయాలు, కంప్యూటర్లు, ల్యాబ్ తదితర సౌకర్యాల కోసం అవసరమైన అనుమతులు జారీ చేశారు. ఈ మేరకు సింగరేణి విద్యా శాఖ పర్యవేక్షణలో సివిల్ విభాగం ఆధ్వర్యంలో ఆధునికీకరణ పనులు మొదలయ్యాయి. సింగరేణి పాఠశాల్లో సీఈఎస్ఈ బోధనకు చొరవ తీసుకున్న సంస్థ ఛైర్మన్కు కార్మికులు ధన్యవాదాలు తెలిపారు.

# చట్ట ప్రకారం మృగాడికి కఠినంగా శిక్ష పడేలా చూస్తాము

## - బాలిక తల్లిదండ్రులకు భరోసా కల్పించిన కావలి ఎమ్మెల్యే



**కావలి, తెలంగాణ ముచ్చట్లు :** కావలి పట్టణంలోని తుఫాన్ నగర్ కు చెందిన చిన్నారి పై అఘాత్యానికి పాల్పడిన నిందితుడికి చట్ట ప్రకారం కఠినంగా శిక్ష పడేలా చూస్తామని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి గారు తెలిపారు.. సోమవారం ఉదయం కావలి డిఎస్పీ ఎం. వెంకట రమణ, రెండవ పట్టణ సిఐ కే. శ్రీనివాస రావులతో కలిసి బాలిక నివాసానికి చేరుకున్న ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి గారు బాలిక తల్లిదండ్రులను పరామర్శించారు.. చిన్నారి తల్లిదండ్రులను, ఇళ్ల పరిసరాల ఫోటోలు తీస్తున్న వారిపై ఎమ్మెల్యే మండిపడ్డారు. వారికి న్యాయం చేయడానికి వచ్చాము, ఫోటోలు తీసి వారిని వీధులపాలు చేయవద్దని అన్నారు.. బాలికకు సత్వరం న్యాయం జరిగేలా చూస్తామని, కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు..

# ప్రభుత్వ భూముల ఆక్రమణ పై పిర్యాదు



**ఉదయగిరి,తెలంగాణ ముచ్చట్లు :** దుత్తలూరు మండలంలోని దుత్తలూరు రెవిన్యూ పరిధిలోని రెడ్లదిన్నె పంచాయతీ సమీపంలో ప్రభుత్వ భూములు వైఎస్సార్ పార్టీ నాయకులు ఆక్రమించి సాగు చేస్తున్నారని మండల టీడిపి నాయకులు తహసీల్దారు యశోద కు పిర్యాదు చేశారు.గత కొంత కాలంగా దుత్తలూరు రెవిన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 2103,2463,2464,2465,2466,2467,2468,2469,2470,2472 లో ప్రభుత్వ భూములను కొంత మంది నాయకులు ఆక్రమించి యధేచ్ఛగా సాగు చేస్తున్నారని ఆ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని పేద ప్రజలకు పంపిణీ చెయ్యాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి చీదర్ల మల్లికార్జున,మండల టీడిపి నాయకులు కాకర్ల మధు, శింగవరపు వెంకటేశ్వర రెడ్డి, శింగవరపు సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ TELANGANA MUCHATLU
TELTEL12273
ముచ్చట్లు
తెలుగు దిన పత్రిక



# శ్రీకాకుళం జిల్లా ఎస్.పి.ని కలిసి లక్ష్మీ నర్సుపేట మండలంలో పోలీస్ స్టేషన్ ఏర్పాటుకు సహకరించాలని కోరిన ఎమ్మెల్యే మామిడి గోవిందరావు





పాతపట్నం, తెలంగాణ ముచ్చట్లు : నియోజకవర్గం,లక్ష్మీనర్సు పేట మండలంలో పోలీస్ స్టేషన్ ఏర్పాటుకు సహకరించాలని శ్రీకాకుళం జిల్లా సూపరెంటెండెంట్ అఫ్ పోలీస్ కె.వి మహేశ్వర రెడ్డిని పాతపట్నం శాసనసభ్యులు మామిడి గోవిందరావు కోరారు.అలాగే జిల్లాలోనే ఎక్కువ విస్తీర్ణం కలిగిన మెలియాపుట్టి పోలీస్ స్టేషన్ కు జీపు మంజూరు చేయడంతో పాటు మిగిలిన స్టేషన్లలో కాలం చెల్లిన వాహనాలు స్థానంలో క్రొత్త వాటిని సమకూర్చాలని అదేవిధంగా నియోజకవర్గంలో ఒడిస్సా నుంచి అక్రమంగా రవాణా చేస్తున్న గంజాయిని అరికట్టి,యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా అవగాహనా సదస్సులు ఏర్పాటు చేయాలని విన్నవించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

# ప్రజల సమస్యలను చిత్తశుద్ధితో పరిష్కారం చేయాలనే దృక్పథంతో మీకోసం కార్యక్రమం నిర్వహిస్తున్నాము- జిల్లా ఎస్పీ







మచిలీ పట్నం,తెలంగాణ ముచ్చట్లు : ప్రతి సమస్యను ఒక ప్రత్యేక కోణంలో నిశితంగా పరిశీలించి సమస్య పరిష్కారానికి నిర్ణీత సమయంలో చట్టపరమైన చర్యలు తీసుకొని వారికి పోలీస్ శాఖపై నమ్మకాన్ని పెంపొందిస్తాము. ప్రజలు ఎదుర్కొనే సమస్యను చట్ట పరంగా పరిష్కరించి, న్యాయం అందించడానికి కృష్ణాజిల్లా పోలీస్ యంత్రాంగం ఎల్లవేళలా సిద్ధంగా ఉంటుందని ఈరోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన మీకోసం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు ఐపీఎస్ అన్నారు. ఈరోజు జిల్లా నలు మూలల నుండి ప్రజలు మీకోసం కార్యక్రమంలో వారి సమస్యలను గూర్చి ఫిర్యాదు చేయగా వారి ఫిర్యాదులను ఎస్పీ స్వీకరించి, వారితో ముఖాముఖి మాట్లాడి, వారి సమస్యలపై సానుకూలంగా స్పందించి మీ సమస్యలు చట్టపరిధిలో విచారణ జరిపి, నిర్ణీత సమయంలోపల పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఫోన్ ద్వారా సంబంధిత పోలీసు అధికారులకు ప్రజా సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. అంతేకాక ప్రజలకు ప్రతి సోమవారం అందుబాటులో ఉండి వారి సమస్యను ప్రత్యక్షంగా తెలుసుకొని పరిష్కారం అందించే దిశగా కృషి చేస్తామని భరోసా కల్పించారు. ఈరోజు స్పందన కార్యక్రమానికి మొత్తం 35 ఫిర్యాదులు అందాయి. ఆ సమస్య తీవ్రత ఆధారంగా సాధ్యమైనంత త్వరగా పరిష్కారం చూపాలని సంబంధిత పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు

# గెజిట్ నిబంధనలు అమలు పరుస్తానన్న పెడన మున్సిపల్ కమిషనర్

## -అద్దెదారులతో సమావేశం



పెడన,తెలంగాణ ముచ్చట్లు : మహాత్మ గాంధీ షాపింగ్ కాంప్లెక్స్ అద్దె దారులు లతో మున్సిపల్ కమిషనర్ సమావేశం నిర్వహించారు. గత 22 వ తేదిన షాపింగ్ కాంప్లెక్స్ అద్దెదారులు సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం లో భాగంగా అద్దెదారులు తమ సమస్యలు నిమిత్తం పెడన మున్సిపల్ కమిషనర్ కి అర్జీ ఇవ్వడం జరిగింది. దీని నిమిత్తం శనివారం నాడు మున్సిపల్ కార్యాలయం నందు గాంధీ కాంప్లెక్స్ షాపింగ్ అద్దెదారుల ను మున్సిపల్ కమిషనర్ పిలిచి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశం నందు అద్దెదారులు ముఖ్యంగా కొంతమంది అద్దె లీజుదారులు గెజిట్ నిబంధనలకు విరుద్ధంగా హెూటల్స్ మరియు అక్రమంగా షాపులు పరిధి దాటి నిర్మాణాలు చేయడం వలన అద్దె దారులకు వ్యాపారాలు నష్టపోవడం జరుగుతుందని కొంతమంది వ్యక్తులు అనధికారంగా వాహనాలు నిలపడం మరియు ఇతర ప్రాంతాలకు వెళ్లే సమయంలో వాహనాలను షాపింగ్ కాంప్లెక్స్ లో నిలుపుదల చేయటం జరుగుతుందని. షాపులు లీజు దారులకు గాని వినియోగదారులకు గాని టాయిలెట్లు మరియు కనీస వసతులు కూడా లేకపోవడం గమనార్హం షాపింగ్ కాంప్లెక్స్ ముందు వర్షం పడినప్పుడు వర్షపు నీరు మరియు డ్రైనేజీ పొంగినప్పుడు మురికి నీరు బురద ఉండటం వలన వినియోగదారులు రావడంలేదని అలా జరగటం వలన అద్దెదారులకు నష్టం వాటిల్లుతుందని మున్సిపల్ కమిషనర్ కి తెలియజేశారు. మున్సిపల్ కమిషనర్ స్పందిస్తూ వచ్చే సోమవారం నుంచి గెజిట్ నిబంధనలకు అనుగుణంగా షాపింగ్ కాంప్లెక్స్ అద్దెదారులు ఇబ్బందులు పడకుండా వారి వ్యాపారాలు కొనసాగే విధంగా చూస్తానని మరియు అక్రమ నిర్మాణాలు తొలగించి లీజు అద్దెదారులకు ఎటువంటి నష్టం వాటిల్లకుండా మరియు వాహనాలు నిలుపుదల చేయకుండా షాపింగ్ కాంప్లెక్సో చుట్టూ పక్కల అక్రమ వాహనాలు నిలుపుదల మరియు అక్రమ కట్టడాలను కూడా తొలగిస్తానని కమిషనర్ చెప్పడం జరిగింది. మరియు కాంప్లెక్స్ లో మున్సిపల్ స్టాఫ్ ని పర్యవేక్షణగా ఉంచడం జరుగుతుందని కమిషనర్ అద్దె దారులకు తెలియజేశాడు. ఈ సమావేశం లో బెజవాడ నాగరాజు, కమ్మగంటి వెంకటేశ్వరరావు, ఓస జనార్దన్ రావు, వాహబ్ ఖాన్, పడమట శివ నాగరాజు,రామకృష్ణ, మున్సిపల్ ఆర్ఐ, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# విజయవంతమైన ఉచిత మెడికల్ క్యాంప్






రామ నర్సాపురం, తెలంగాణ ముచ్చట్లు : మలేరియా మరియు సీజన్ వ్యాధులకు కిడ్నీ బాధితులకు మెడికల్ క్యాంపు విజయవంత మైందని,ఈ రోజు వారి పుట్టిన రోజు సందర్భంగా సెయింట్ జాన్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు పెరికె వర ప్రసాదరావు తెలిపారు. ఈ ఉచిత క్యాంపులో 300 మందికి ఉచితంగా పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు ఇవ్వడం జరిగిందని తెలిపారు. రామ నరసాపురంలో ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా మినరల్ వాటర్ ప్లాంట్ నిర్మిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగిస్తూ ఇలాంటి సేవా కార్యక్రమాలు వినియోగిం చుకోవాలని కుంజ నాగరాజు, రామ లక్ష్మణ్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ కోరారు. ఈ క్యాంపుకు డాక్టర్ సురేష్ డిప్యూటీ డి ఎం హెచ్ నాయకత్వంలో డాక్టర్ భాగ్యశ్రీ పాల్గొని ఈ మెడికల్ క్యాంపు ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఎస్. వెంకట్ రెడ్డి మరియు గ్రామ పెద్దలు అశోక్ రెడ్డి సత్యం గ్రామ పెద్దలు క్యాంపు విజయవంతం చేసారు.

# ప్రజా పంపిణీ రేషన్ బియ్యం పక్కదారి - రేషన్ షాప్ పై దాడులు






మచిలీపట్నం, తెలంగాణ ముచ్చట్లు : ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా జిల్లాలో పేదలకు చేరవలసిన రేషన్ బియ్యం పక్క దారి పడుతున్నాయన్న ఫిర్యాదులతో, దాడులు నిర్వహించిన రెవిన్యూ, సివిల్ సప్లై అధికారులు స్తానిక మచిలీపట్నం మండలం సిరివెళ్లపాలెం లో పేరు బోయిన నాగలక్ష్మి షాప్ నెంబర్ 48 లో తనిఖీలు నిర్వహించిన అధికారులు స్టాక్ లో వ్యత్యాసాన్ని కనుగొన్నారు. 32 బియ్యం బస్తాలు తగ్గడాన్ని గమనించారు.

అదేవిధంగా నిబంధనలకు విరుద్ధంగా రేషన్ షాపు ను స్థానిక పంచాయతీ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు కనుగొన్నారు. గత మూడు సంవత్సరాలుగా ఎటువంటి అనుమతులు లేకుండా ఈ షాపు నిర్వహిస్తున్నట్లు దర్యాప్తులో తేలింది. వీరి మీద 6%ూ% కేసు నమోదు చేసినట్లు పౌరసరఫరాల డిటి మస్తాన్ బీ తెలియజేశారు.

# పింఛన్ల పంపిణీ కార్యక్రమం సజావుగా జరగాలి .. జిల్లా కలెక్టర్



మచిలీపట్నం, తెలంగాణ ముచ్చట్లు :ఆగస్టు ఒకటవ తేదీన పింఛన్ల పంపిణీ కార్యక్రమం సజావుగా జరిగే విధంగా అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. స్థానిక జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాల్లో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ అధికారులకు నిర్వహించిన అవగాహన సదస్సు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత నెల పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో కొన్ని మండలాల అధికారులు, సచివాలయ ఉద్యోగులు అలసత్వం ప్రదర్శించారని, ఈ సారి అలాంటి నిర్లక్ష్యాన్ని సహించేది లేదని, పంపిణీ కార్యక్రమాన్ని సజావుగా చేపట్టాలని ఆదేశించారు. పంపిణీకి ముందు రోజు గ్రామం లేదా పట్టణంలోనే తప్పనిసరిగా ఉండాలని, వారి పరిధిలోని లబ్ధిదారుల జాబితా ప్రకారం రూట్ మ్యాప్ ను రూపొందించుకొని ప్రణాళిక బద్ధంగా పంపిణీ చేపట్టాలన్నారు. పంపిణీ కార్యక్రమం ఉదయం నుంచే ప్రారంభించడం ద్వారా సర్వర్ పై ఒత్తిడి ఉండదని, యాప్ లో సాంకేతిక సమస్యలు తలెత్తే అవకాశం ఉ ఒడదన్నారు. గన్నవరం మండలంలోని కొత్తగూడెం సచివాలయానికి చెందిన వెల్ఫేర్ అసిస్టెంట్ ఉద్యోగి అయిన కే పావని ఎనిమిది నెలల గర్భిణీ అయినప్పటికీ ఉదయం నాలుగు గంటల నుంచే పింఛన్లను పంపిణీ చేసి 99 శాతం పూర్తి చేసి అందరికీ ఆదర్శంగా నిలిచిందని, పావనితో పాటు ఎంపీడీవో సత్య కుమార్ ను కలెక్టర్ అభినందించారు. ఆ అంకితభావం ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో ఆనంద్ కుమార్, డిఆర్డిఏ ఇంచార్జ్ పిడి నాగేశ్వర నాయక్, మచిలీపట్నం మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, మండలాల ఎంపీడీవోలు, సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల మహమ్మారిని తరిమి కొట్టడంలో ప్రతి ఒక్కరు చైతన్యవంతులు కావాలి


## -గుడివాడ డిఎస్పి శ్రీకాంత్





గుడివాడ,తెలంగాణ ముచ్చట్లు : పోలీసులు మరియు ప్రజల పరస్పర సహకారంతో గుడివాడ పట్టణంలో మత్తు పదార్థాల మహమ్మారిని తరిమికొట్టాలని డి.ఎస్.పి శ్రీకాంత్ పిలుపునిచ్చారు. గుడివాడ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఎన్జీవోస్ హెూమ్ లో పట్టణంలోని ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ అవగాహన మరియు మత్తు పదార్థాల వినియోగం వల్ల జరిగే నష్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సులో డిఎస్పి శ్రీకాంత్ మాట్లాడుతూ మత్తు పదార్థాల నియంత్రణకు పోలీస్ శాఖ తీసుకుంటున్న చర్యలను వివరించారు. అనంతరం బీటెక్ మొదటి సంవత్సరంలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన ఆటో డ్రైవర్ల పిల్లలకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఒక్కొక్కరికి ఐదు వేల రూపాయల నగదు ప్రోత్సాహకాలను డిఎస్పి శ్రీకాంత్ విద్యార్థులకు అందజేశారు.క్రమశిక్షణతో ఆటో నడుపుతూ కష్టపడి పిల్లలను చదివించుకుంటున్న ఆటో డ్రైవర్లను ప్రోత్సహించేందుకు నగదు పురస్కారాలను అందించడం జరిగిందని..... విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి చేరుకొని దేశ ఉన్నతలో భాగస్వామ్యులు కావాలని ఈ సందర్భంగా డిఎస్పి శ్రీకాంత్ అన్నారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ సి.ఐ ఎల్ రమేష్, టూ టౌన్ సీ.ఐ నాగ దుర్గారావు, ట్రాఫిక్ ఏ.ఎస్.ఐ రత్న రాజు మరియు పోలీస్ సిబ్బంది, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

తెలంగాణ TELANGANA MUCHATLU TELTEL12273 ముచ్చట్లు తెలుగు దిన పత్రిక





# సికింద్రాబాద్ స్థూపానికి ఈనెల 31వ తేదీన పాలాభిషేకం

## – అధ్యక్షుడు గుర్రం పవన్ గౌడ్

సికింద్రాబాద్, తెలంగాణ ముచ్చట్లు : సికింద్రాబాద్ నగరం ఏర్పడి 200 సంవత్సరాలు దాటినా సందర్భంగా బుద్ధభవన్ చౌరస్తా లో 2006 వ సంవత్సరం లో అప్పటి ముఖ్యమంత్రి శ్రీ వైస్ రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా ఏర్పాటు చేసిన స్థూపనికి ఈ నెల 31న పాలాభిషేకం చేయాలనీ లస్కర్ జిల్లా సాధన సమితి నిర్ణయంచింది. ఉదయం 11 గంటలకు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఈ పాలాభిషేకం కార్యక్రమం ఉంటుంది... జూన్ 3వ తేదీ 2006 వ సంవత్సరం లో సికింద్రాబాద్ నగరానికి 200 ఏళ్ళు పూర్తేన సందర్భంగా అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఆ వేడుకలను వారం రోజుల పాటు ఘనంగా నిర్వహించి ముగింపు వేడుకలకు అప్పటి ముఖ్య మంత్రివర్యులు శ్రీ వైస్ గారు హాజరై 200 కోట్ల రూపాయల ప్రత్యేక ప్యాకేజి ని ప్రకటించారు. ఈ నిధులతో సికింద్రాబాద్ నగరం లో పాలు అభివృద్ధి కార్యక్రమాలు అమలు జరుపుతామణి హామీ ఇచ్చారు. అయితే అనంతరం జరిగిన ప్రమాదం లో వైస్ రాజశేఖర్ రెడ్డి మరణించడం జరిగింది. ఈ వేడుకలు జరిగి దాదాపు 18 ఏళ్ళు పూర్తి అయినప్పటికి దీని గురించి అధికారి కానీ, నాయకులు కానీ పట్టించుకోలేదు అని పేర్కొన్నారు. వివక్ష కు గురవుతున్న సికింద్రాబాద్ నగరానికి ఇప్పటి పాలకూలైన న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఈ స్థూపనికి పాలాభిషేకం చేసి ప్రభుత్వ దృష్టికి తీసుకొని వెళ్లేందుకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు లస్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షులు శ్రీ గుర్రం పవన్ కుమార్ గౌడ్ తెలిపారు.

# నేడు డయల్ యువర్ ఆర్టీసీ డీఎం



శామీర్ పేట్, తెలంగాణ ముచ్చట్లు: ఆర్టీ సీ హకీం పేట డిపో పరిధిలో డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం జరుగుతుందని డిపో మెనేజర్ భవభూతి ఓ ప్రకటనలో వెల్లడించారు. మంగళవారం డిపో పరిధిలోని మూడుచింతలపల్లి, శామీర్ పేట్, అల్వాల్ మండలాలతో పాటుగా కంటోన్మెంట్ ప్రాంత బొల్లారం ప్రజలు ఆర్టీసీ బస్సు సర్వీసు సేవలకు సంబంధించి తమతమ సమస్యలతో పాటుగా సూచనలు, సలహాలను తెలిపేందుకు గాను డయల్ యువర్ డీఎం కార్యక్రమం దోహద పడుతుందని సూచించారు. నేడు మధ్యాహ్నం 3 గంటల నుంచి 4వరకు 9959226144 ఫోన్ నెంబర్లో సంప్రదించవచ్చని డిపో మెనేజర్ వెల్లడించారు. ఇట్టి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని పౌరులకు విజ్ఞప్తిచేశారు.

# భూమి , ప్రజాస్వామ్యం , స్వాతంత్ర్యం కొరకు పోరాడుదాం...!

## -తెలంగాణ సాయుధ పోరాటమే మా మార్గం..

## - భూస్వామ్య విధానం రద్దు కావాలి దున్నే వానికే భూమి దక్కాలి కామ్రేడ్ దేవులపల్లి వెంకటేశ్వర రావు ,తరిమేల నాగిరెడ్డి ల సంస్మరణ సభలో వక్తలు




ఖమ్మం,తెలంగాణ ముచ్చట్లు : భూమి , ప్రజాస్వామ్యం , స్వాతంత్ర్యం కొరకు పోరాలడాలని , భూస్వామ్య విధానం రద్దు , దున్నే వాడికే భూమి దక్కాలి అనే డిమాండ్స్ తో యు.సి.సి ఆర్.ఐ - ఎంఎల్ (%ఖజజ=×-వీూ%) గ్రామీణ పేదల సంఘం ఏర్పాటు వాదులు కామ్రేడ్ దేవులపల్లి వెంకటేశ్వర రావు,తరిమేల నాగిరెడ్డి ల సంస్మరణ సభ ఘనంగా ఖమ్మం భక్త రామదాసు కళా క్షేత్రం లో జరిగింది .ఈ సభకు హాజరు అయిన నాయకులు (డి.వి, టి.యన్) ల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించి సభను ప్రారంభించారు . భారత దేశంలో విప్లవ ప్రజా ఉద్యమాల ద్వారా ప్రజల మౌలిక సమస్యలు పరిష్కారమవుతాయని అన్నారు . ఈ ప్రజా ఉద్యమంలో ప్రజలందరూ పాల్గొని భారత విప్లమ కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు . గత బిఆర్ఎస్ పాలకులతో సమస్యలన్నీ పరిష్కారం అవుతాయి అనుకున్న పేదలకు ఎక్కడవేసిన గొంగడి అక్కడే ఆగిపోయిందని ,10 ఏళ్లలో సాధించేందేమీ లేదన్నారు . మాట ఇవ్వడం తప్ప అమలు చేయలేదని , కాంగ్రెస్ పార్టీ భిన్నమైన పాలన ఇస్తామని చెప్పి దొందు దొందుగానే పాలన చేస్తున్నారన్నారు . పోడుభూముల సమస్యలు , ఇళ్ల స్థలాల సమస్యలు ఏ ఒక్కటి పరిష్కారం కాలేదన్నారు . ప్రజా సమస్యలపై పోరాడుతుంటే పోలీస్ స్టేషన్ లలో బంధిస్తున్నారని . కోర్టు ఆదేశాలను సైతం పోలీసులు , రెవెన్యూఅధికారులు లెక్కచేయడం లేదని , రియాల్ ఎస్టేట్ వ్యాపారులకు , భూ కబ్జా దారులకు పోలీసులు కొమ్ము కాస్తూ మా నాయకులను అక్రమ అరెస్ట్ లు చేస్తున్నారన్నారు . అక్కడ స్థిర నివాసం ఏర్పాటు చేసుకుని , ఇంటి పన్నులున్నా , ఆధారాలు ఉన్నా కరెంట్ , నీళ్లు , రోడ్లు సౌకర్యాలు మెరుగుపరచడం లేదన్నారు . చట్టాలు డబ్బున్నవారికి చుట్టాలుగా పనిచేస్తున్నాయని అన్నారు . మేం మా వద్ద నివసిస్తున్న జనాభా వద్ద లక్షల్లో వసూల్ చేసిన మాట నిజమే . దానికి చట్టాన్ని గౌరవించని మీలాంటి రెవెన్యూ , పోలీస్ , మున్సిపల్ అధికారులే కారణమని అన్నారు . వందల ఎకరాల భూముల్ని పేదలకు పంచిన చరిత్ర మా పార్టీకి ఉందని వారు అన్నారు . ఏళ్ల నుంచి ఆ గుడిసెల్లో కారు చీకట్లో , త్రాగునీళ్లు లేక పాములతో , తేళ్లతో , విష సర్పాలతో జీవితం గడుపుతున్నా మీకు పట్టింపు లేదని , గత 10 ఏళ్లుగా జనాల గొంతు తడపడం కోసం , కారుచీకట్లు తొలగించడం కోసం , రహదారుల కోసం , విద్య కోసం , వైద్యం కోసం కోట్లు ఖర్చుపెట్టామని , నాటి నుంచి నేటి వరకు మాపాలన మేము చేసుకుంటున్నాం కాబట్టే అంత ఖర్చు అయిందని స్పష్టం చేశారు . ప్రభుత్వానికే చిత్తశుద్ధి ఉంటే మాకు డబ్బులు వసూల్ చేయాల్సిన అవసరం లేదని , మా పార్టీ చరిత్ర ఏ ఒక్క పేద వాడికి అన్యాయం చేసిన దాకళాలు లేవని అన్నారు . ప్రభుత్వాధికారులు ఇప్పటికైనా వినోభవ కాలనీ లో వసతులు కల్పించాలని సూచించారు . ఈ కార్యక్రమానికి కామ్రేడ్ కల్తి ఎర్రబాబు యు.సి సి.ఆర్.ఐ (యం-యల్)పార్టీ నాయకులు అధ్యక్షత వహించగా ఈ సభలో ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ(%వ్రాణ=%) రాష్ట్ర ఉపాధ్యక్షులు కామ్రేడ్ డాఎఎ జతిన్ కుమార్ , గ్రామీణ పేదల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్నెబోయిన వెంకటాద్రి , గ్రామీణ పేదల సంఘం అధ్యక్షుడు పడిగా ఎర్రయ్య , య.సి.సి..ఆర్.ఐ (ఎం.ఎల్ ) రాష్ట్ర నాయకులు కాఎఎ పోలెబోయిన ముత్తయ్య , ఓ.పీ.డీ.ఆర్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాఎఎదండా లింగయ్య , ఐ.సి.ఎఫ్.ఎ (%×జఖీూ%)రాష్ట్ర ఉపాధ్యక్షులు కాఎఎ పర్వతరెడ్డి , గ్రామీణ పేదల సంఘం జిల్లా కార్యదర్శి కత్తి రామచంద్రయ్య , ఓ.పీ.డీ.ఆర్ ఖమ్మం జిల్లా కార్యదర్శి బాణాల లక్ష్మణాచారి , ప్రజాతంత్ర విద్యార్థి సంస్థ (%ణూూ%) రాష్ట్ర కార్యదర్శి కల్తీ లెనిన్ లు పాల్గొన్నారు . నవోదయ కళాకారులచే విప్లవ జే ఏ గీతాలు , నాటికలు , పల్లె సుద్దులు నిర్వహించారు . ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ “సంస్మరణ సభ”ను విజయవంతం చేశారు .

# సఖి జాతీయ మహిళా మండలి నిరుపేద కుటుంబానికి , బియ్యం, ఆర్థిక సహాయం




ఖమ్మం,తెలంగాణ ముచ్చట్లు : సఖి జాతీయ మహిళా మండలి , 52వ డివిజన్లో నివాసముంటున్న కర్లపూడి గురువమ్మ అకాల మరణం చెందినారు . వారి కుమార్తెలు భూలక్ష్మి, పద్మ, సీతమ్మ ఉన్నారు . వారు నిరుపేదలు . వారికి కుమారులు లేరు 52వ డివిజన్ కు చెందిన మన నేషనల్ జాయింట్ సెక్రెటరీ సీతక్క ఈ సమస్యను సఖీ జాతీయ మహిళా మండలి దృష్టికి తీసుకురావడం జరిగినది . సఖిజాతీయ మహిళా మండలి వారికి ఈరోజు 50 కేజీల బియ్యంతో పాటు కర్మకాండలకు అయ్యేఖర్చును మొత్తం సఖి జాతీయ మహిళా మండలి భరిస్తుందని ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ తెలియజేశారు . ఇటీవల కాలంలో సఖిజాతీయ మహిళా మండలి ఖమ్మంలో 55 కుటుంబాలకు సేవా కార్యక్రమాలు చేసిందని తెలియజేశారు . సఖి జాతీయ మహిళా మండలి దేశంలో 500 కు పైబడి సేవా కార్యక్రమాలు చేసినదని, భవిష్యత్తులో ఇంకా సేవా కార్యక్రమాలు చేస్తుందని నరాల సత్యనారాయణ తెలియజేశారు . ఈ కార్యక్రమంలో నేషనల్ ట్రెజరర్ రాయల సంధ్య , నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనిక గౌరీ , నేషనల్ జాయింట్ సెక్రటరీ నున్న కృష్ణ ప్రియా , రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సింధు , రాష్ట్ర ఉపాధ్యక్షురాలు చావ శాంతి , రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పుచ్చకాయల ప్రమీల , డిస్టిక్ వైస్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల శాంతి , నేషనల్ కమిటీ మెంబర్ సిహెచ్ నాగమణి , ధనలక్ష్మి , శీలం మంగమ్మ , దాసు వినోద , బాణాల సరస్వతి తదితరులు పాల్గొన్నారు .



# కలెక్టర్ దృష్టికి సమస్యల వెల్లువ

## - పర్యటనలు చేస్తున్నారు ఫలితాలు ఏవీ...

## - జిల్లా కలెక్టర్ కి విన్నపాలు

## - వై.సి.పి.వైస్ ప్రెసిడెంట్ చిక్కాల బాలకృష్ణ

వి.ఆర్.పురం, తెలంగాణ ముచ్చట్లు : పర్యటనలు చేస్తున్నారు. ఫలితాలు ఆశించిన స్థాయిలో కనిపించడం లేదని వరద బాధితులసమస్యలు తెలుసు కొనేందుకు వరరాచంద్రాపురం మండలం, పర్యటనకువచ్చిన అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్( ఐ.ఏ.ఎస్.) కలిసి వరద బాధితుల సమస్యలు వివరించిన మండల నాయకులు, గోదావరి వచ్చి సుమారు 10రోజులుదాటినా వరద బాధితులకు నేటికి పూర్తి స్థాయిలో నిత్యావసరాలు అందించలేదని గతంలో టార్ఫాలిన్ లు ఇచ్చినవారికి కూడా టార్ఫాలిన్ లు ఇవ్వాలని,విజ్ఞప్తి చేశారు. జీడిగుప్ప,చింతరేవుపల్లి, వడ్డీగూడెం,రాజుపేట,తదితర గ్రామాల బాధితులకు కార్డు లేని వారికి బియ్యం,పప్పు,నూనె, నేటికీ ఇవ్వలేదని అధికారులు మాటలు చెపుతున్నారే తప్ప వరద బాధితులకు న్యాయం చెయ్యటం లేదని ఆయన ఆరోపించారు. ఇప్పటికైనా వరద బాధితులను గత ప్రభుత్వం ఆదుకున్నంతగా ఈ ప్రభుత్వం వరద బాధితులను ఆదుకోవాలని,కలెక్టర్ ని కోరారు.ఈ కార్యక్రమంలో వడ్డీగూడెం,ఉప సర్పంచ్ కోట్ల శ్రీను,వెనకనగిరి నాగార్జున,మోదుగు వెంకన్న,వార్డ్ సభ్యులు బొర్రా పోసి,వడ్డీగూడెం పంచాయతీ వరద బాధితులు పాల్గొన్నారు.

# 24 లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ప్రారంభించిన: కౌన్సిలర్ ఎద్దు లక్ష్మీ నగేష్ యాదవ్





శామీర్ పేట్, తెలంగాణ ముచ్చట్లు : తుంకుంట మున్సిపాలిటీ 7వ వార్డ్ లో ద్వారకాపూరికాలనీ నుండి, సాయి నగర్ కాలనీ, మొగుళ్ళ చందర్రెడ్డి కాలనీలకు వరకు సుమారు 24 లక్షల రూపాయలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు ఏడో వార్డ్ కౌన్సిలర్ ఎద్దు లక్ష్మీనాగేష్ యాదవ్ సోమవారం కాలనీవాసులుతో ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా కౌన్సిలర్ ఎద్దు లక్ష్మీ నగేష్ యాదవ్ మాట్లాడుతూ తూముకుంట మున్సిపాలిటీ పరిధిలోనీ 7 వార్డు అభివృద్ధి పథంలో ముందు ఉంచడానికి తన శాహాశక్తులకు చేస్తున్నానని, వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎద్దు నగేష్ యాదవ్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# సినిమా న్యూస్



# మరీ ఇంత సెన్సిటివ్ అయితే ఎలా జాన్వీ!

యాక్షన్ సన్నివేశాలంటే దాదాపు డూప్ తోనే ఎక్కువగా ఉంటాయి. సీన్ లో రియాల్టీ ఉండదని భావిస్తే తప్పు! అంతవరకూ రియలిస్టిక్ సన్నివేశాల జోలికి వెళ్లరు. అయితే ఇప్పటి జనరేషన్ హీరోలు మాత్రం రియల్ స్టంట్లకు ఏమాత్రం వెనకడుగు వేయలేదు. డూప్ కంటే రియల్ గానే చేద్దాం అన్న భరోసాతో అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుని చేస్తున్నారు. ముఖ్యంగా ఛేజింగ్ సన్నివేశాలు వంటివి రియల్ గానే చాలా మంది హీరోలు చేస్తున్నారు. ఇక ప్రత్యర్థుల్ని కొట్టే సన్నివేశాలైతే విఎఫ్ ఎక్స్ లో రియల్ ఫైట్ సన్నివేశాల్నే తలపిస్తాయి. వాటి కోసం పెద్దగా శ్రమించాల్సిన పనిలేదు. తాజాగా జాన్వీ కపూర్ %-%ఉలజ్%-% సినిమాలో నటించిన సంగతి తెలిసిందే. ఇందులో అమ్మడు కొన్నియాక్షన్ సన్నివేశాల్లోనూ నటించింది. అయితే జాన్వీ ఎంత సున్నిమతైన మనస్కురాలు అన్నది ఆసినిమా కి పనిచేసి హాలీవుడ్ స్టంట్ మాస్టర్ నిక్ పోవెల్ రివీల్ చేసాడు. జాన్వీ చాలా సున్నితం. ఎవరినైనా కొట్టి గాయపరిచే అమ్మాయి కాదు. కొన్నిసన్నివేశాల్లోనలుగుర్ని కొట్టడానకి వెనుకాడని ధైర్య సాహసిగా అనిపించినా... తాను కొడితే ఆ దెబ్బకి అవతలి వారు ఎంత బాధపడతారోనని ఆలోచించేది. ఇలాంటి నటిని ఇంతవరకూ నేను చూడలేదు. మనుషులు మరీ ఇంత సున్నితంగా ఉంటారా? అని జాన్వీని చూసినప్పుడే అనిపించింది. ఇప్పటివరకూ ఎన్నో సినిమాలకు పని చేసాను. కానీ జాన్వీ లాంటి సున్నిమైతన అమ్మాయిని చూడలేదు. ఉలజ్ లో మంచి టీమ్ తోపని చేసాను%-% అని అన్నారు. నిక్ పోవెల్ బర్న్ ఐడెంటీ, గ్లాడియేటర్, ది లాస్ సమురై సహా చాలా సినిమాలకు స్టంట్ మాస్టర్ గా పనిచేసారు. ఉలజ్ సినిమా కోసం దర్శకుడు ప్రత్యేకంగా ఇక్నీ న్యూయార్క్ ని ఇండియాకి రప్పించారు. ఆయన ఆధ్వర్యంలోనే జాన్వీ యాక్షన్ సన్నివేశాలుచేసింది. ఆగస్టు 2న ఈ సినిమా రిలీజ్ అవుతోన్నసంగతి తెలిసిందే.



# ర్యాంప్ వాక్ చేస్తూ ఏడ్చేసిన సీతమ్మ!



టాలీవుడ్ నుంచి బాలీవుడ్ కెళ్లి సక్సెస్ అయిన కృతి సనన్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. %-%వన్%-% తో తెలుగులో లాంచ్ అయిన అమ్మడు అటుపై రెండు, మూడు సినిమాలు చేసి ముంబైకె ళ్లిపోయింది. అక్కడ మాత్రం బాగానే కలిసొచ్చింది. వరుస విజయాలతో వేగంగా స్టార్ లీగ్ లో చేరింది. అటుపై జాతీయ ఉత్తమ నటిగానూ అవార్డు..రివార్డు అందుకుంది. దీంతో అమ్మడి రేంజ్ అంతకంతకు రెట్టింపు అయింది. లేడీ ఓరియేంటెడ్ చిత్రాలకు సైతం ప్రమోట్ అయింది. ఇటీవలే 'ది క్రూ'తో మరో సక్సస్ ఖాతాలో వేసుకుంది. అలాగే బాలీవుడ్ లో దశాబ్ద ప్రయాణం పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా కెరీర్ ఆరంభం నాటి రోజుల్ని, సినిమాల్లోకి ఎలా వచ్చింది వంటి విషయాలు గుర్తు చేసుకుంది. %-%ఇంజనీరింగ్ రెండవ సంవత్సరంలోమోడలింగ్ పై ఆసక్తి పెరిగింది. అందులోకి ఎంటర్అయిన కొన్నిరోజులకే ఓ యాడ్ చేసాను. కెమెరా ముందు నిలబడినప్పుడు కలిగే ఆనందాన్ని అప్పుడే పొందా. అప్పుడే సినిమాల్లోకి ఎందుకు వెళ్లకూడదు? అనిపించింది. చిత్రాల్లో చూపించినంత నటన యాడ్స్ కోసం అవసరం ఉండదు. కానీ నేను యాడ్స్ చేస్తున్నప్పుడు దానికి సంబంధించిన దర్శకులు నా నటనలో సహజమైన నటన ఉందని, సినిమాల్లోకి వెళ్లమని ప్రోత్సహించారు. అప్పుడే సినిమాల్లోకి వెళ్లాలని బలంగా నిర్ణయించుకుని ముందడుగు వేసాను. నేను మొదటి సారి ర్యాంప్ వాక్ చేసిన రోజు ఇంకా గుర్తుంది. అది ఢిల్లీలో జరిగింది. ఇలాంటి షోలో ఎత్తైన చెప్పులు వేసుకుని నడవడం అదే తొలిసారి. అందరి ముందు నడవడానికి భయమేసింది. దీంతో కాసేపు నడుస్తూనే ఏడ్చేసాను. ఆ సమయంలో అంతా ఎందుకు ఏడుస్తుందని? మరింత ఆశ్చర్యంగా చూడటం మొదలు పెట్టారు. కానీ ఆ రోజులు చాలా మంచి పాఠాలు నేర్పించాయి%-% అని తెలిపింది.

# రొమాంటిక్ మెలోడీ.. ఇది పూరి మార్క్ క్యా లప్డే!



డబుల్ ఇస్మార్ట్ రిలీజ్ సమయం దగ్గర పడటంతో లిరికల్ సింగిల్స్ ఒక్కొక్కటి నెట్టింట శ్రోతల్ని అలరిస్తోన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే రిలీజ్ అయిన రెండు పాటలకు మంచి రెస్పాన్స్ వచ్చింది. మణిశర్మ మార్క్ మ్యూజిక్ అంటూ డబుల్ ఇస్మార్ట్ లో ముద్ర పడింది. ఇక రెండు రోజుల క్రితం క్యా లప్డే అనే సాంగ్ ప్రోమో కూడా రిలీజ్ చేసిన సంగతి తెలిసిందే. ఇది పక్కా పూరి మార్కో ప్రోమోగా హైలైట్ అయింది. తాజాగా క్యా లప్డే లిరికిల్ సింగిల్ కొద్ది సేపటి క్రితమే రిలీజ్ అయింది. ఈ సాంగ్ మెలోడీ ప్రియుల్ని ఆకట్టుకుంటుంది. పాట నెమ్మది గా ప్రారంభమైనా లోతులోకి వెళ్లే కొద్ది క్యా లప్డే శ్రోతల్ని అలరిస్తుంది. మెలోడీని బ్యాలెన్స్ చేస్తూ సాంగ్ కంపోజిషన్ బాగుంది. పూరి మార్క్ అందమైన హీరోయిన్ పాటలో హైలైట్ అవుతుంది. మొత్తంగా క్యా లప్డే అందమైన రొమాంటిక్ మెలోడీగా చెప్పొచ్చు. పూరి సినిమాల్లో ఇలాంటి మెలీడీలు తప్పనిసరి. సక్సెస్ సెంటిమెంట్ గానూ మెలోడీలు కలిసొచ్చాయి. మరి ఈసారి అదే సెంటిమెంట్ రిపీట్ అవుతుందా? అన్నది చూడాలి. డిజైనర్ దుస్తుల్లో కావ్యా థాపర్ కుర్రాళ్లను హీటెక్కించడం ఖాయం. ఈ పాటని శ్రీహర్ష ఈమని రచించగా, ధనుంజయ్, సింధుజా శ్రీనివాసన్ అలపించారు. ఈ చిత్రాన్ని పాన్ ఇండియాలో ఆగస్టు 15న రిలీజ్ చేస్తున్నారు. ఇస్మార్ట్ శంకర్ కి సీక్వెల్ కావడంతో అంచనాలు భారీగా ఉన్నాయి. ఈ సినిమా సక్సెస్ పూరి అండ్ కోకి అంతే అవసరం. గత సినిమా లైగర్ పాన్ ఇండియాలో తీవ్ర విమర్శలు తెచ్చి పెట్టిన సంగతి తెలిసిందే. ఇప్పుడా లెక్కలన్నింటిని డబుల్ ఇస్మార్ట్ సరి చేయాల్సి ఉంది.

# దిష్టి తీయించుకుని దిగింది థియేటర్ ని ఊపేసింది!



జాన్వీకపూర్ తర్వాత లక్కీ గాళ్ ఎవరంటే? కచ్చితంగా మరో బాలీవుడ్ బ్యూటీ భాగ్య శ్రీ బోర్సే పేరు వినిపిస్తుంది. బాలీవుడ్ లో'యారియాన్ - 2' తో లాంచ్ అయిన అమ్మడికి తెలుగులో అవకాశం రావడానికి పెద్దగా సమయం పట్టలేదు. ఏడాది గ్యాప్లోనే ఛాన్స్ అందుకుంది. మాస్ రాజా రవితేజ కథానా యకుడిగా నటిస్తోన్న'మిస్టర్ బచ్చన్' సినిమాలో దర్శకుడు హరీష్ శంకర్ ఈ అందానికి అవకాశం కల్పించడంతోనే ఇదంతా సాధ్యమైంది. ఇప్పటికే సినిమాపై పాజిటివ్ టాక్ ఉంది. ప్రచార చిత్రాలు మంచి హైప్ తీసుకొస్తున్నాయి. తొలి సినిమా తోనే భాగ్య శ్రీ హిట్ అందుకుంటుందనే టాక్ బలంగా వినిపిస్తోంది. ఈ నేపథ్యంలో తాజాగా అమ్మడు ఈసినిమా ప్రమోషన్ లో భాగంగా ఎర్రచీరలో తళుక్కున మెరిసింది. అంతేనా వచ్చి రాగానే థియేటర్లో ఆమె కోసం వెయిట్ చేస్తోన్నకుర్రాళ్లందరిచే విజిల్స్ సైతం వేయించింది. అంతకు ముందు హొటల్ రూమ్ లో ఎంతో అందంగా ముస్తాబైంది. పద్దతైన చీర...రవిక ధరించి తెలుగు పడుచులా హైలైట్ అయింది. ఆ అందానికి దిష్టి కూడా తీయించుకుంది. ఎండు మీరపకాయలు...ఉప్పు చేతిలో పట్టుకుని మూడు రౌండ్లు తిప్పిన తర్వాత తూ తూతూ అంటూ ఉమ్మమని చెప్పి మరీ ఎవరి దిష్టి తగలకుండా జాగ్రత్త పడింది. అక్కడ నుంచి నేరుగా థియేటర్లో నిర్వహించిన ఈవెంట్కి హాజరైంది. అప్పటికే అభిమానులతో థియేటర్ నిండిపోయింది. భాగ్య శ్రీ ఎంటర్ అవ్వగానే అందానికి అంతా ఫిదా అయ్యారు. దీంతో అమ్మడు సైతం వాళ్లలో ఉత్సాహాన్ని రెట్టింపుచేసేలా చివర్లో రెండు..మూడు స్టెప్పులు కూడా వేసింది.

# సమంత ఫ్యాన్స్ కి అతి పెద్ద గుడ్ న్యూస్..!



స్టార్ హీరోయిన్ సమంత ఏడాది గ్యాప్ తర్వాత మళ్లీ బిజీ అవ్వబోతుంది. మయోసైటిస్ అనారోగ్య సమస్య నుంచి పూర్తిగా కోలుకునేందుకు ఏడాది సమయం తీసుకున్న సమంత ఇకపై సమయం అసలు వృధా కానివ్వకూడదని భావిస్తుందట. అందుకే బ్యాక్ టు బ్యాక్ సినిమాలు మరియు వెబ్ సిరీస్ లు చేస్తూ బిజీగా ఉండాలని కోరుకుంటుందట. ఇప్పటికే పాన్ ఇండియా మూవీ బంగారం షూటింగ్ దశలో ఉంది. మరో వైపు రెండు వెబ్ సిరీస్ లతో కూడా సమంత రెడీ అవుతుందనే వార్తలు చాలా రోజులుగా వస్తున్నాయి. ఇప్పుడు మరో రెండు ప్రాజెక్ట్ లను సమంత కమిట్ అయ్యిందనే వార్తలు వస్తున్నాయి.'రక్త బ్రహ్మాండ్' షూటింగ్ లో పాల్గొంటున్న సమంత మరో వైపు కథలు వింటూనే ఉందట. బహు భాష చిత్రాలకు సంబంధించిన స్క్రిప్ట్ వర్క్ జరుగుతున్నట్లుగా సమంత సన్నిహితుల ద్వారా సమాచారం అందుతోంది. విశ్వసనీయంగా అందుతున్న సమాచారం ప్రకారం రాబోయే రెండేళ్లలో సమంత నటించిన సినిమాలు మరియు సిరీస్ లు బ్యాక్ టు బ్యాక్ రాబోతున్నాయి. నెట్ ఫ్లిక్స్ తో పాటు అమెజాన్ ప్రైమ్ తో ఇప్పటికే సమంత ఒప్పందాలు జరిగాయి.

**Publisher, Printer, Owner Bollepaka Rajesh,** H.No. 2-19/1, (v) Thatikayala, (m) Dharmasagar, Hanmakonda (Dist) Telangana State. Printed at Amulya publications & printers and graphics. Place of Publication H.No. 2-19/1, (v) Thatikayala, (m) Dharmasagar, Hanmakonda (Dist) Telangana State, Pin code : 506151. **Editor : Bollepaka Rajesh. 9493669669**
**TELTEL12273** Website : www.telanganamuchatlu.in "Mail I'd: telanganamuchatlu.in@gmail.com